

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 19, మే, 2023 | 16 పేజీలు


## వేసవి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



9లో.. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



## అస్తవ్యస్తంగా రోడ్ల విస్తరణ పనులు

- రోడ్ల వెడల్పులో లోపించిన స్పష్టత
- గ్రామపంచాయతీ తీర్మాణం కాగితాలకే పరిమితం
- విస్తరణ పనులపై పలువురి అసహనం
- అంటిముట్టనట్లుగా గ్రామ పంచాయతీ
- కాల్వ నిర్మించకపోతే రోడ్డుకు పొంచి ఉన్న ముంపు

చెన్నారావుపేట- ప్రభాతవార్త:

చెన్నారావుపేట మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ పనులు అస్థవ్యస్థంగా కొనసాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు మొదలైన నాటినుండి నేటి వరకు విస్తరణపై స్పష్టత లేక అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నో ఏండ్ల కళ నెరవేరుతున్న క్రమంలో దానిని సాకారం చేసుకోవాల్సింది పోయి ఇలా అడగడుగున ఆటంకాలు ఎదురవుతుతుండటంతో విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. 2లో..

## భానుడి భగభగ



2 లో..

### నిర్మానుషంగా దర్శనమిస్తున్న రోడ్లు వేసవితాపంతో జనం విల .. .విల

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో భానుడు ప్రతాపంతో రోడ్లన్నీ నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. గత నాలుగైదు రోజుల నుంచి వేసవి ఉష్ణోగ్రత అధికంగా నమోదు కావడంతో జనం రోడ్లపైకి రావలంటే జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావడంలేదు. వేసవి తాపంతో జనం విల విల్లాడుతున్నారు. వడ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

## ఫారెస్టు క్లియరెన్స్‌లో జాప్యమెందుకు?



2 లో..

- క్లియరెన్స్ లేక ప్రారంభం కాని పీఆర్ పనులు
- నర్సాపూర్, గట్టమ్మ దేవాలయం వద్ద ప్రారంభంకాని వైనం
- ఇబ్బందు ల్లో ములుగు, వెంకటాపూర్ మండలాల ప్రజలు

ములుగు, మే 18, ప్రభాతవార్త:

ఫారెస్టు అధికారులు క్లియరెన్స్ ఇవ్వడం లో జాప్యం కారణంగా ములుగు, వెంకటాపూర్ మండలాల్లో పంచాయతీ రాజ్ పనులు ముందుకు పోవడం లేదు. పనులు ప్రారంభించి ప్రజలకు సౌకర్యం కలిగించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటే ఫారెస్టు అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంలో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడో ప్రారంభం కావాల్సిన పనులు అటవీశాఖ అధికారుల అనుమతులు రాకపోవడంతో పనులు మరింత జాప్యం జరిగి తెలంగాణ రాష్ట్ర సర్కారు లక్ష్యం నెరవేరడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

## గిరి గూడేలలో ఇంటింటికీ భగీరథ నీళ్లు



16లో..

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:

ఐటిడిఏ పరిధిలోని గిరిజన గూడేలలో మరియు తండాలలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని పీవో అంకిత్ అన్నారు.

## ధాన్యం కొనుగోలు లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి



16లో..







# అస్తవ్యస్థంగా రోడ్ల విస్తరణ పనులు

కాగా నర్సంపేట నుండి చెన్నారావుపేట మీదుగా నెక్కొండకు వెళ్లే ఈ ప్రధాన రహదారి ఎప్పుడు రద్దీగా ఉంటుంది. నిత్యం ఆర్టీసి, ప్రైవేటు వాహనాలతో రాత్రి పగలనే లేకుండా తిరుగుతూనే ఉంటాయి. ఇలాంటి రోడ్డు అద్వాన్నంగా మారి ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రధాన రహదారి 800 మీటర్లకు గాను రూ. ప్రభుత్వం రూపాయలు 2.4 కోట్లు మంజూరి చేసింది. అలాగే మండల కేంద్రం నుంచి ఉప్పరపల్లి రహదారి విస్తరణ అభివృద్ధికి 2.5 కోట్లు విడుదల చేసింది.

### విస్తరణపై స్పష్టత కరువు...

కాగా ప్రధాన రహదారి విస్తరణపై నేటికి స్పష్టత లేక గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి. వంద ఫీట్ల రహదారి అని రికార్డులో ఉన్నప్పటికి స్థానికు అభ్యంతరం మేరకు గ్రామ పంచాయతీ ఇరువైపుల 40, 40 ఫీట్ల చొప్పున 80 ఫీట్లు అభివృద్ధి చేస్తున్నట్లు గ్రామపంచాయతీ తీర్మాణించారు. అట్టి నోటీసులకు, స్థానికులకు, వ్యాపారులకు అందించారు. కాగా తొలుత గ్రామ పంచాయతీ 35 అని మరోసారి 38 అని చెప్పడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డును మరింత విస్తరించాల్సింది పోయి ఇలా పూటకో మాట చెప్పడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఇరువైపుల రోడ్డు వెడల్పులో అడుగడుగున ఆటంకాలే ఎదురవుతున్నాయి. కొంత మంది ముందస్తుగానే వెనక్కి జరగగా మరికొంత మంది నేటికి తొలగించక అలానే ఉండిపోయారు. దీంతో ఓ చోట వెడల్పుగా మరోచోట రోడ్డు ఇరుకుగా మారిపోయింది. దీంతో విస్తరణ పనులు సైతం నత్త నడకన సాగుతున్నాయి.

### ఉప్పరపల్లి రోడ్డు విస్తరణ మరింత అధ్వాన్నం....

కాగా మండల కేంద్రం నుండి ఉప్పరపల్లి రహదారి విస్తరణకు అడుగడుగున ఆటంకాలే ఎదురయ్యాయి. హద్దులు గుర్తించిన వాటిని తొలగించకుండానే నిర్మాణం చేపట్టారు. దీంతో ఎవరి పలుకుబడిని వారు ఉపయోగించడంతో రోడ్డు నిబంధనల మేరకు నిర్మించలేకపోయారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తించిన హద్దుల వరకు కూల్చి వేయాల్సి ఉండగా అలాంటివాటిని పక్కనపెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాక రెండు చోట్ల కల్వార్టు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా వాటిని అలానే వదిలేశారన్నారు.

### కాల్వలు నిర్మించక పోతే రోడ్డుకు పొంచి ఉన్న ముంపు...

కాగా మండల కేంద్రంలో సైడు కాల్వల సమస్య ఎంతో జటిలంగా ఉందని చెప్పవచ్చు. వర్షాకాలం వచ్చిందంటే నీరంతా ప్రధాన రహదారి జలమయం అవుతుంటుంది. ఇప్పటికే వాటర్ ట్యాంక్ నీళ్లే నిత్యం రోడ్డుమీదకి వస్తుంటాయి. అలాంటిది ఇరువైపుల కాల్వలు నిర్మించకపోతే కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్డు మూడునాళ్ల ముచ్చటగానే మారే పరిస్థితి ఉందంటున్నారు. ఇరువైపుల కాల్వలు నిర్మిస్తే నీళ్ల నిల్వకుండా రోడ్డు పటిష్టంగా ఉందంటున్నారు. అలాంటిది కాల్వ నిర్మాణంపై అటు ఆర్అండ్‌బి, ఇటు గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోక పోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. రోడ్డుకు కొంత పార్కింగ్, ఇరువైపుల కాల్వలు, విద్యుత్ లైన్లు వేయాల్సి ఉంటుంది. దానికి అనుగుణంగానే రోడ్డును విస్తరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవంటున్నారు. కాగా విద్యుత్ శాఖాధికారులు రోడ్డు నిర్మాణ పనులతో మేల్కోవాల్సి ఉండగా నేటికి వచ్చిన దాఖలాలు లేవంటున్నారు. స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్లపై ఉండటంతో నిర్మాణ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందంటున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి గ్రామ పంచాయతీ సహకారంతో పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

### తొలగించాలని పదే పదే చెబుతున్నాం...

కాగా రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాలను తొలగించాలని తాము పదే పదే చెబుతున్నామని ఆర్అండ్‌బి ఎఇ సందీప్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు. తాము నిబంధనల మేరకే పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పుడు తొలగించకున్నా ముందు ముందు అయినా నిర్మాణాలు తొలగించాల్సిందే అన్నారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదన్నారు. గ్రామ పంచాయతీ తమకు సహకరిస్తే పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. విద్యుత్ లైన్ల తొలగింపుకు తిరిగి ఎస్టిమేషన్ వేయడం ఆలస్యమైనందుకు త్వరలోనే ఆ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.





# ఫారెస్టు క్లియరెన్స్‌లో జాప్యమెందుకు?



(మొదటి పేజీ తరువాయి..)

వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామం నుండి పాలంపేట గ్రామం వరకు సుమారు 4 కిలోమీటర్ల దూరం రోడ్డు శిధిలావస్థకు చేరుకుంది. ప్రజలు, ప్రజాప్రతినిధుల అభ ్యర్థనమేరకు సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా రోడ్డు ఏర్పాటుకు రూ. 2 కోట్లు మంజూరయ్యాయి. పనులు మంజూరై టెండర్లు సైతం పూర్తి అయ్యాయి. అయితే నర్సాపూర్ – పాలంపేట గ్రామం వరకు రోడ్డు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. గతంలో సింగిల్ రోడ్డు కు 3.75 మీటర్లు ఉండగా ప్రస్తుతం డబుల్ రోడ్డు కు 7 మీటర్లు వెడల్పుతో వేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రోడ్డు వెడల్పు పెంచాల్సి ఉంటుంది. కాబట్టి ఫారెస్టు అధికారుల క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలి ్స ఉంటుంది. అయితే ఈ విషయంపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు జిలా ్ల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఫారెస్టు అధికారులకు ప్రపోజల్స్ పంపండని ఆదేశించగా డిసెంబర్ నెలలో పంపించారు. అప్పటి నుండి సుమారు 5 నెలలు కావస్తున్నా అటవీశాఖ అధికారులు స్పందించకపోవడంతో పనులు చేపట్టడంలో జాప్యం అవుతుందని తెలిసింది. ఫారెస్టు క్లియరెన్స్ ఇవ్వడంలో ఫారెస్టు అధికారులు ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నారో, అంతర్యం ఏమిటనేది అర్థం కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకొద్ది రోజులైతే వర్షాకాలం సీజన్ ప్రారంభమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు పరిస్థితి ఇలా ఉంటే పనులు ఎప్పుడు జరుగుతాయి. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాలంటే ఫారెస్టు అధికారుల క్లియరెన్స్ అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇటీవల అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో ఆయన పనులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికైనా ఫారెస్టు అధికారులు స్పందించి వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి అనుమతులు ఇస్తారా లేకా మరింత జాప్యం చేస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది.

కాగా ములుగు మండలంలోని గట్టమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డు వేయడానికి రూ. 27 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా, ఆ పనులు కూడా టెండర్‌లు జరిగి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉంది. ఇక్కడ కూడా పనులు ప్రారంభించాలంటే ఫారెస్టు అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. అయితే దాదాపుగా ఐదు నెలలుగా అనుమతులు రాకపోవడంతో ఆ పనులు కూడా ఇంతవరకు ప్రారంభం కాలేదు. అయితే జిల్లా కలెక్టర్ సమావేశంలో సీరియస్ గా చెప్పడంతో ఫారెస్టు అధికారులు హడావుడిగా గురువారం గట్టమ్మ దేవాయలం వద్ద జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసినట్లు తెలిసింది. అలాగే వెంకటాపూర్ మండలంలోని నరా ్సపూర్–పాలంపేట రోడ్డుకు కూడా జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి వెంటనే అనుమతులు ఇస్తే రోడ్డు పనులు జరిగే అవకాశం ఉంటుంది. అలా కాకుండా అనుమతులు ఇవ్వడంలో మరింత జాప్యం జరిగితే ఈ సంవత్సరానికి కూడా పనులు పూర్తి కావని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరాలంటే అధికారులు ఎవరి పనులు వారు నిబద్ధతతో చేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా పారెస్టు అధికారులు జాయింట్ ఇన్ ్సపెక్షన్ పూర్తిచేసి క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# భానుడి భగభగ

(మొదటి పేజీ తరువాయి..)

మజ్జిగ, మంచీనీళ్లు, కొబ్బరిబోండాలు తీసుకోవాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచిస్తున్నారు. ఉదయం 11. గంటల వరకు, సాయంత్రం 5. గంటల తరువాత మాత్రమే పనులు చే సుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని సూచిస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్‌లు విరివిగా వినియోగించడంతో విద్యుత్ వినియోగం అధికంగా నమోదవుతంది. మరో వారం రోజుల పాటు అత్యంత ఉష్ణోగ్రతలు నమోదవుతుందని వాతావరణశాఖ తెలియజేయడంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఏది ఏమైనా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలు సురక్షితంగా ఉండాలని సూచిస్తున్నారు.

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి శ్రేణులు

**వరంగల్ ప్రభాతవార్త మే 18:**

భారతీయ జనతా కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి నాగరాజు తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి వరంగల్ తూర్పు బిజెపి శ్రేణులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, వరంగల్ జిల్లా రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దాంపత్యం కలకాలం చల్లగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త మే 18:**

వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్‌లో 41వ డివిజన్ అధ్యక్షుడు సన్నీ అక్సల వివాహ వేడుకకు వరంగల్ తూర్పు నాయకులు కతైరశాల శ్రీధర్ బామ్మర్ది నినోద్ పూజల ఎంగేజ్ మెంట్ కు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీర్వధించారు. నూతన వధూ వరులు కలకాలం చల్లంగా వర్ధిల్లాలని నిండు మనసుతో దీనించారు. కొండా దంపతులు ఎప్పుడూ అభిమానులు, కార్యకర్తలకు అండగా ఉంటారని కంటికి రెప్పలా కాపాడు కుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండ అభిమానులు, భారీ సంఖ్యలో పాలొన్నారు.

## వివాహ ఆహ్వాన పత్రికను అందించిన చల్లా దంపతులు

**మామునూర్ ప్రభాతవార్త మే 18:**

పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి కనిష్ఠ పుత్రిక వివాహానికి తమ నియోజకవర్గ ప్రజలను ఆహ్వాస్తు చల్లా దంపతులు గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లి, బొల్లికుంట గ్రామాలలో బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తల గృహములకు స్వయంగా వెళ్ళి కుటుంబ సమేతంగా రావాలని వారి కనిష్ట పుత్రిక వివాహానికి ఆహ్వానిస్తూ శుభలేఖలను చల్లా దంపతులు అందించారు. 17వ డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరూ రావాలని కోరారు. అనంతరం చల్లా దంపతులను పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోల్తీ భూమాత రామస్వామి, కార్పోరేటర్ బాబు, తుమ్మ రవిందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కతైరపల్లి దామోదర్, యూత్ అధ్యక్షుడు సోల్తీ నరేందర్ గౌడ్ అధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి చల్లా దంపతులను శాలువాతో సన్మానించారు.

## ఎర్రబెల్లి స్వర్ణకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**ఖిలావరంగల్, మే18, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణరాజేశ్వర్‌రావును గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు బెడద వీరన్న ఆధ్వర్యంలో కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, కిసాన్‌సెల్ ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు ఎసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒబిసి సెల్ అధ్యక్షుడు ఎసి రెడ్డి ప్రభాకర్, కలకుట్ల కుమార్, యాకుబ్‌పాషా, అచ్చ సంపత్, ఐలయ్య, రాజు, తోట ప్రభాకర్, ఏలియా, ఐలయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త : గత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా మహిళ సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పేరిట కొత్త పొదుపు పథకం తపాలా శాఖ ద్వారా అమలు పరచడం జరిగిందని నారి శక్తి కోసం మహిళా సమ్మన్ సేవింగ్స్ సర్టిఫికేట్ -2023 పథకం కేవలం మహిళల కోసం వారికి ఆర్థిక స్వావలంభన చేకూర్చడం కోసం రూపొంది ంచారు. ఈ పథకంలో కనీసం రూ.1000 నుండి రూ.2లక్షల వరకు ఏకకాలంలో రెండు సంవత్సరాల కాల పరిమితితో పొదుపు చేసుకోవచ్చునని, ఇట్టి ఖాతా మీద త్రైమాసికానికి 7.5 శాతం వడ్డీ ఉపసంహరించుకునే సదుపాయం కలదని, ఎటువంటి అపరాధ రుసులు లేకుండా 6 నెలల తరువాత 5.5 శాతం వడ్డీతో ఖాతాను క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని కావున ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ భూక్య విజయ్ పాలంపేట ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్స్ వనకుమార్, బ్రాంచ్ పోస్టు మాస్టర్ సురేందర్, ఏ.బీపీఎం శివశంకర్, ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

**-తపాలా ఖాతాదారులకు మెరుగైన సేవలు .. భూక్యా విజయ్**

మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ కూడా ఎప్పటికి అప్పుడు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానిక సమాయత్తం అవుతుందని అందులో భాగంగా తపాలా శాఖ వినియోగదారులు తమ పోస్టు ఆఫీసు ఖాతాలకు ఏ బ్యాంకు నుండైనా నగదు బదిలీ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.



అలాగే వినియోగదారులు తమ పోస్టు ఆఫీసు ఖాతాలకు మొబైల్ నెంబర్ అనుసందానించుకోవడం ద్వారా ఎస్ఎంఎస్ అలర్ట్‌లు కూడా పొందవచ్చునని తెలిపారు.

## సీతక్క కు సోషల్ మీడియా ఇంచార్జ్ ఆహ్వానం



ములుగు, మే 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా.సీతక్కకు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జోడు ప్రదీప్ ములుగులోని క్యాంపు ఆఫీస్‌లో గురువారం ఆహ్వానం పలికారు. తన స్వగృహం గణపురం మండల కేంద్రంలో కుమార్తెల సారీ ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు టౌన్ ప్రసిడెంట్ వంగ రవియాదవ్, నాయకులు పెండ్యాల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## జవహర్ నగర్ గ్రామ వ్యవస్థాపకుడు మృతి

**భార్య చనిపోయిన మూడవ రోజే భర్త మృతి**

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఐటిడిఏ పీఓ**

వెంకటాపూర్, మే 18, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామ వ్యవస్థాపకుడు భూక్య రమణా నాయక్ (85) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. భార్య రుక్మాబాయ్ చనిపోయిన మూడవ రోజునే మనోవేదనతో తన తనువు చాలించాడు. మృతుడి కుమారుడు భూక్య లాల్ ఐటిడిఏ ఏటూరునాగారం లో పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఐటిడిఏ పీఓ అంకిత్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్‌లు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి, తండ్రి ఇద్దరిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. రమణా నాయక్ జవహర్ నగర్ గ్రామాన్ని పొందించారని, గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్న ప్రజల సమస్యలు తీర్చేవారని వారు తెలిపారు..




## నిర్మాణరంగ కార్మికుల పెండింగ్ క్లైమ్‌ను వెంటనే పరిష్కరించాలి




నర్సంపేట, మే 18, ప్రభాతవార్త భవన నిర్మాణ కార్మికులు వివాహ కానుక ప్రసూతి కానుక, మరణ సహాయం కోసం ఆన్లైన్ చేసిన క్లైయిమ్స్‌ను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి డిమాండ్ చేశారు. సిఐటియు, ఏఐఏడబ్ల్యూయు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా తరలివచ్చి స్థానిక లేబర్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. మాట్లాడుతూ గత సంవత్సరం సంవత్సరం ఆరు నెలలుగా నర్సంపేట సర్కిల్ పరిధిలోని ఏడు మండలాల లేబర్ కార్డు, కేయిమ్స్ ఆన్లైన్ అయినా వివాహ కానుక ప్రసూతి కానుక, మరణ సహాయం, ప్రమాదభీమా, ఫైల్స్‌పై అధికారులకు చేరవేయుటలో స్థానిక అసిస్టెంట్ లేబర్ ఆఫీసులకు తీవ్ర జాప్యం చేయడం వల్ల కార్మికులకు ప్రభుత్వం సహాయం అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగాల భాస్కర్, మినుముల భారతి, చంద్రకళ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ

నర్సంపేట, మే 18, ప్రభాతవార్త మండలంలోని రాజుపేట శివారులో హేమాత రైస్‌మిల్‌ను ఈస్ట్‌జోన్ డీసీపీ కర్ణాకర్ మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం రాజుపేట శివారులో రైస్‌మిల్‌ను సందర్శించి అక్కడి కొనుగోలు ప్రక్రియను మిల్ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంపత్‌రావు, నర్సంపేట సీఐ పులి రమేష్, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌తో ఆవుమృతి



రఘునాథపల్లి, మే18 ప్రభాతవార్త : మండలంలోని మంగలిబండ తండా గ్రామానికిచెందిన ఓ రైతు ఆవు విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. గురువారం వ్యవసాయ బావివద్ద 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. గతంలో విద్యుత్‌శాఖ ఏఈ, లైన్‌మెన్‌కు చాలాసార్లు ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉందని విన్నవించినా వారు పట్టించుకోలేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను ఎత్తుకు పెంచాలని వారు కోరారు. మృతిచెందిన ఆవు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, సంబంధిత రైతుకు నష్టపరిహారంను రైతులు అందించాలని కోరారు.

## తాటిచెట్టుపైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలు



పాలకుర్తి, మే18 ప్రభాతవార్త : మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన గీతకార్మికుడు మూల అశోక్ తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలువిరిగి తీవ్రంగా గాయపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అశోక్ రోజువారిగా తాటిచెట్టు ఎక్కేందుకు గురువారం తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం హన్మకొండ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధితుడికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గీతకార్మికులు కోరారు.

## వడదెబ్బకు బాలుడు మృతి

రాయపర్తి, మే 18, ప్రభాతవార్త వడదెబ్బకు బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కాంబోజు ప్రభాకర్ కుమారుడు మణికంఠ(10) అనే బాలుడు వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురికావడంతో తల్లిదండ్రులు హాస్పిటల్ తరలించి చికిత్స చేయించగా గురువారం తెల్లవారుజామున మృతిచెందడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు

## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ, మే 18, ప్రభాతవార్త మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఎస్ఐగా విధులు నిర్వర్తించడానికి నూతనంగా విచ్చేసిన ఎస్ఐ షేక్ జాని పాషాని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి దుడిమెట్ల మల్లిక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను ప్రతి ఇంటికి విస్తరించాలి

-పోస్టర్ ఎస్పీ పసునూరి ప్రభాకర్
-పోస్టల్ ప్రమాద భీమా తక్కువ ప్రీమియం ఎక్కువ లబ్ది
-కేవలరం రూ.396కే రూ.10లక్షల ప్రమాద భీమా
-ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపు



**కాటారం, మే 18, ప్రభాతవార్త**

మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్స్ పథకంలో మహిళలకు అధిక సంఖ్యలో అకౌంట్స్ చేయించి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని పోస్టల్ ఎస్పీ పసునూరి ప్రభాకర్ జిడిఎస్‌ను సిబ్బందిని కోరారు. గురువారం కాటారం మండలకేంద్రంలో జరిగిన తపాలా శాఖ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల కోసం చేపట్టిన ఈపథకంలో అత్యధిక శాతం మహిళలను మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్స్ పథకంలో భాగస్వాములను చేయాలని ఆయన కోరారు. తపాలా శాఖలో అనేక పొదుపు పథకాలు ఉన్నాయని వాటన్నింటిని జిడిఎస్ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి తపాలా శాఖ పథకాలు ప్రతి ఇంటిలో ఉండే విధంగా చూడాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రజలు తపాలా శాఖలో పొదుపు చేసేందుకు వారంతట వారే ముందుకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. తపాలా శాఖ వినూత్న రీతిలో బజాజ్ అలియాంజ్ సంస్థ వారి సౌజన్యంతో పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉండేవిధంగా గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీని కేవలం రూ.396కే అందుబాటులోకి తెచ్చిందని ఈసందర్భంగా ఎస్పీ ప్రభాకర్ వివరించారు. ఈపాలసీ ద్వారా ఎలాంటి ప్రమాదం సంభవించినా భీమా తీసుకున్నప్పటి నుండి ఏడాది పాటు రూ.10లక్షల భీమా కవరేజీ వర్తిస్తుందని ఈపథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కొంతమంది తపాలా శాఖ పట్ల అవగాహన లేని కారణంగానే ప్రయివేటు సంస్థల్లో పొదుపు చేసి నష్టపోతున్నారని ఈవిషయాన్ని సిబ్బంది తపాలా శాఖ పనితీరును ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేసి దళారుల చేతుల్లో మోసపోకుండా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపబడుతున్న తపాలా శాఖలో పొదుపు సురక్షితమని తెలియజేప్పాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో 50మంది సిబ్బందితో పాటు మంథని సబ్ డివిజన్ ఇన్స్‌నెక్టర్ సయ్యద్ అజరుద్దీన్, మెయిల్ ఓర్షల్ బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఆల్ ఇండియా గ్రామీణ బ్యాంక్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కుడుదుల కిష్టయ్య, సీనీయర్ బిపిఎంలు మల్లయ్య, మురళి, పుల్లారెడ్డి, సురేష్ రెడ్డి, గోపాల్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త



## విఓఏల సమస్యలపై బండి సంజయ్‌కు వినతి

**కాటారం, మే 18, ప్రభాతవార్త**

విఓఏల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కు బిజేపి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల విఓఏలు వినతిని అందించినట్లు తెలిపారు. కావున విఓఏల సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని కోరినట్లు తెలిపారు. విఓఏలకు కనీస వేతనం అమలు, ఉద్యోగ భద్రత, అర్హులైన విఓఏలను సీసీలుగా గుర్తించడం కోసం కోరినట్లు తెలిపారు. విఓఏల సమస్యలపై బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పందిస్తూ రానున్న ప్రభుత్వంలో మీయొక్క డిమాండ్‌లను నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి మహిళా మెర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీలను సందర్శించిన జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ

**కాటారం, మే 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని నర్సరీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ సీఈఓ ఎల్.విజయలక్ష్మీ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సూచనలు చేస్తూ మొక్కలకు గ్రేడింగ్ చేయడం, రెండూ పూటల మొక్కలకు నీరు పట్టడం, కలుపు మొక్కలను తొలగించడం, షెడ్‌నెట్ సరిగ్గా ఉండేలా చూసుకోవడం చేస్తూ వందశాతం మొక్కలు బ్రతికేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకునికి సూచించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య జడ్పీ సీఈఓ విజయలక్ష్మీని పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, చిద్నేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, యంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ సభలో అభివృద్ధి పనులపై తీర్మానం



**కాటారం, మే 18, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం సర్పంచ్ తోట రాధమ్మ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఇట్టి గ్రామ సభలో పలు అభివృద్ధి పనులపై తీర్మాణం చేసినట్లు వెల్లడించారు. గ్రామ సభలో ఇంటిగ్రేడ్ మార్కెట్ కోసం రూ.5లక్షలు గ్రామ పంచాయతీ నుండి, టెండర్‌ల నుండి నిధులతో ఏర్పాటు చేయడం కోసం తీర్మాణించినట్లు తెలిపారు. కాటారం పోచమ్మ గుడి వద్దకు రోడ్డు కోసం ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. మంత్రి వాడ, గొల్లవాడలలో డ్రైనేజీలు, కాటారం హనుమాన్ గుడి నుండి పిఏసిఎస్ వరకు డ్రైనేజీ, దుబ్బగూడెం డ్రైనేజీ, ఎంపిపి నిధుల నుండి గంట గూడెంకు బోర్‌ను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపపి సమ్మయ్య హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఇతరత్రా అభివృద్ధి పనులు, పంచాయతీ పరిధిలో వివిధ సమస్యలపై చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంట శ్రావణ్, గౌరమ్మ, మంత్రి శ్రీజ, శిరీష, జక్కు స్వరూప, పసుల కమలక్క తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**మల్హర్‌రావు, మే 18, ప్రభాతవార్త**



మండలంలోని మల్లారం, వల్లెంకుంట గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళికలో భాగంగా స్థానిక సర్పంచ్‌లు గోనె పద్మ-శ్రీనివాస రావు, శనిగరం రమేష్‌ల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సైడ్ డ్రైనేజీ, మురుగు కాల్వలు, ప్రభుత్వ భవనాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేయించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కర్ణకంటి నరేష్, రాజు, వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీధర్, రాజన్న, రవీందర్, మధు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపిఓ

**మల్హర్‌రావు, మే 18, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలో, అన్సాన్‌పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా జరుగుతున్న ఫిష్ బీడింగ్ పనులు, ఖండిత కందకాలను బుధవారం ఏపిఓ గిరి హరీష్ పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. టెక్నికల్ అసిస్టెంట్ సూచించిన కొలతల ప్రకారం పని చేస్తేనే రూ.272 కూలీ చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు మేడగాని రాజయ్య, బానోతు కిరణ్ పాల్గొన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని బైక్‌ర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ మొదటి గేటు నుంచి రెండవ గేట్ వరకు బైక్ రానయలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబం ధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసు కోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూని వర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెక్చర్స్ అసోసియేషన్ నాయకులు డా.ఓ.రవీందర్, డాక్టర్ మధుకర్‌రావు, డా.చంద్రశేఖర్, డా. గడ్డంకృష్ణ, ప్రసన్నరాణి, లక్ష్మీ, డా.కల్పన, డా.సంగీత్‌కుమార్, శశిధర్, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, సురేందర్ కుమార్, రవీందర్, డా.మల్లేశ్, బ్రహ్మయ్య, డా. చీకటి శ్రీనివాస్, చాడ స్వామి, జరవుల చందులాల్ తదితరులు పాల్గొన్నారు.







## ఈనెల 20నుంచి కేయూ పీజీ తరగతులు ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** ఈనెల 20నుంచి పీజీ నాల్గవ సెమిస్టర్, ఇంటిగ్రేటెడ్ 10వ సెమిస్టర్, బిఫార్మసీ చివరి సెమిస్టర్, బిటెక్ చివరి సెమిస్టర్ విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20నుంచి పైన తెలిపిన విద్యార్థులకు మాత్రమే హాస్టల్ వసతి కూడా కల్పిస్తారని వసతి గృహసంచాలకులు డా.బి.మంజుల ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపునకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

**ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాలు కేటాయిస్తూ ఏకగ్రీవ ఆమోదం**

**టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) ఆధ్వర్యంలో సీఎం,మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం**



**ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:** 20 ఏళ్ల జర్నలిస్టుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సీఎం కేసీఆర్ ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేస్తానని మాటకు కట్టుబడి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణల కృషి మేరకు ఇళ్ల స్థలాలు ప్రక్రియను హైదరాబాదులో జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో సీఎం కేసీఆర్ ఆమోదించడం పట్ల జిల్లాలోని టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) (టిజెఎఫ్) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదురుగా గురువారం సీఎం కేసీఆర్, మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా .టియుడబ్ల్యూజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, .టియుడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, బొల్లం శ్రీనివాసరావు, టెంజు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజనీకాంత్‌లు మాట్లాడుతూ ఇల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం కేసీఆర్‌ను మెప్పించి క్యాబినెట్ ఆమోదంకు కృషి చేసి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం ఇప్పించేందుకు కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి జానిపాషా, టివిజెఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఫయాజ్, మంద శరత్, ఫోటో గ్రాఫర్ల అధ్యక్షులు రాజు, రవి, నగర కమిటీ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజు అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్, పొన్నె బోయిన పానకలరావు,జీవన్‌రెడ్డి, ఉల్లోజు రమేష్ కుమార్, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశపరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కేయూ వీసీ

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశపరీక్షా కేంద్రాన్ని కాకతీయ యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సందర్శించి పరిశీలించారు. వరంగల్ నగరంలో ఎడ్‌సెట్-2023 ప్రవేశ పరీక్షా ప్రశాంతంగా ప్రారంభమైనట్లు కాకతీయ విశ్వవిద్యాలయ విద్యావిభాగ డీన్ ఆచార్య ఎన్.రామనాథ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో రెండు సెషన్‌లలో 3011మంది నమోదు చేసుకోగా 2589మంది హాజరైనట్లు 85.98శాతం హాజరు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌తో కలిసి చైతన్య కాలేజీని సందర్శించినట్లు తెలిపారు.

## ఈనెల 20, 22నుంచి ఎమ్మెస్సీ, బీటెక్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** ఈనెల 20వ తేదీనుంచి జరగాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయ ఎమ్మెస్సీ(సైకాలజీ) ద్వితీయ సంవత్సరం పరీక్షలు, ఈనెల 22వ తేదీనుంచి బీటెక్ చివరి సెమిస్టర్ పరీక్షలు యదావిధిగా జరుగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలు, టైం టేబుల్ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని ఆయన తెలిపారు.

## కేయూలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** వారం రోజుల జాతీయ సేవాపథకం ఈనెల 18నుంచి 24వరకు ప్రత్యేక శిబిరంను వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. మొక్కలు నాటటడం సరిపోదని, వాటిని సంరక్షించాలని, పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, న్యాక్ బృందం రాక సందర్భంగా కళాశాలను అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్‌తోపాటు జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య జి.అచ్చయ్య, ఆచార్య వై.నరసింహారెడ్డి, ఆచార్య జి.గంగాధర్‌రెడ్డి, డా.స్వరూపరాని, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఫార్మసీ కళాశాల నూతన ప్రోగ్రాం ఆఫీసర్లు డా.డి.సుజాత, డా.టి.సునీత, బి.శశిధర్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల నియామకం

**ఎడ్యుకేషన్ కేయూ, మే18 ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయంలో వివిధ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లను విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ నియామకం చేశారు. వీరిలో ఫార్మసీ కళాశాల నుంచి డాక్టర్ డి.సుజాత, డాక్టర్ టి.సునీత, బి.శశిధర్, క్యాంపస్ కళాశాల నుంచి డా.ఎం.వెంకటేశ్వర్లు, డా.కెవీఎస్. నరేందర్ ఉనానరను. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసా గుతారని, పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు వీరిని అభి నం దించారు. క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య వై.వెంకయ్య, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ అభినందించారు.



# దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు

దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త
రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే రవాణా ఖరులు అధికం అవుతాయని సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, మల్లంపల్లి గ్రామాల్లో గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారస్తుల వద్దకు వెళ్లి సరుకులను అమ్మితే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకుకు మద్దతు దర ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నీలం పైడయ్య, ఇట్టబోయిన స్వామి, డైరెక్టర్లు రోజనీల, రాజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి సతీష్, బిక్షపతి, వివో రమేష్, వీరేషం, రైతులు పాల్గొన్నారు.

**నాచినపల్లిలో..**

మండలంలోని నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతుల కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు అధైర్యపడకుండా ఉండాలని వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, డైరెక్టర్లు శ్యామ్ సుందర్‌రెడ్డి, సంజీవరావు, పురుషోత్తం, ఏఈవో విశ్వశాంతి, సీఈవో రాజయ్య, సిబ్బంది సోమ ఓంకార్, సుధాకర్, రజినీ కుమార్, రంగయ్య, రైతులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

0101 రైటప్: గుంటి వీర ప్రకాష్
మంత్రి శ్రీనివాస్ గౌడ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి:గుంటి వీర ప్రకాష్
నర్సంపేట, మే 18, ప్రభాతవార్త
దళితులపై చేసిన అనుచిత వాక్యాలకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి వీర ప్రకాష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు దళితులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే నీవు మంత్రి అయ్యావు అన్న సంగతి మరిచి దళితులను థర్డ్ క్లాస్ వాళ్లని మాట్లాడడం మంత్రి అధికార అహంకారానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష కొనసాగుతుందని తెలంగాణ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటుందని సమాజ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించే దళితులు భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ దళితులపై చేసిన వాక్యాలకు మంత్రిగా కొనసాగే అర్హత లేదని అన్నారు.

## చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి



చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త
నగదు బదిలీ సాధనకై ఈ నెల 22న చేపట్టిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శి జక్క రవి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం మండల ఉపాధ్యక్షుడు కుండె కుమారస్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న రవి మాట్లాడుతూ ఇప్పటికే గొల్ల కురుమలు అంతా నగదు బదిలీ డబ్బుల కోసం డీడీలు తీశారన్నారు. గతంలో మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల మాదిరిగానే గొల్ల కురుమలకు గొర్రెలు మేకలకు బదులు నగదు బదిలీ అమలు చేయాలన్నారు. రెండో విడుత పంపిణీ కార్యక్రమం ఎంతో ఆలస్యం అవుతుందన్నారు. దీనిపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత లభించడం లేదన్నారు. అనంతరం 22న ఛలో కలెక్టరేట్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొరె పెద్ద మల్లయ్య, కాసాని రవి, కాసాని మల్లయ్య, చిట్టె లింగయ్య, కొరె బాబు, మండల ఐలు మల్లు తదితరులు ఉన్నారు.

## ఏడు కోట్లతో గ్రామాలలో రోడ్ల అభివృద్ధి

నర్సంపేట, మే 18, ప్రభాతవార్త
నర్సంపేట మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా రూపాయలు ఏడు కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాంనగర్ నుండి నారక్కపేట వరకు రూపాయలు కోటి 40లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చంద్రయ్యపల్లి గ్రామం నుంచి నారక్కపేట వరకు రూపాయలు కోటి 61లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు కమ్మపల్లి బీటీ రోడ్డు నుంచి చక్రంతండా, సీతారాంతండా వరకు రూపాయలు 72లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు మాదన్నపేట నుంచి బోజ్యానాయక్‌తండా వరకు రూపాయలు 72లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు, రూపాయలు 40లక్షల నిధులతో ఇటుకాలపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం రూపాయలు 32లక్షల నిధులతో ముత్తోజిపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ ప్రారంభం, రూపాయలు 56లక్షల నిధులతో జీజీఆర్‌పల్లె గ్రామం నుంచి గోపియాతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు, రూపాయలు కోటి 20లక్షల నిధులతో గురిజాల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు రూపాయలు కోటి పదిలక్షల నిధులతో మహేశ్వరం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నేడు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

# మెపా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త
పేద విద్యార్థులకు మెపా ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం అందించారు. తల్లి దండ్రులు కోల్పోయిన నిరుపేద విద్యార్థులు ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు గాను ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన పిట్టల కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. తమవంతు సహాయంగా రూపాయలు 28వేల పోస్టాఫీస్ డిపాజిట్ పత్రాలను వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులంతా ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు గుండ్ర చంద్రశేఖర్, పెండెం మధుసూదన్, రేవుల మొగిళి, గూబ బిక్షపతి, తక్కెళ్ల నరేష్, పిట్టల సతీష్, పిట్టల రవి, దిలీప్, సుమన్ పాల్గొన్నారు.

# ఎంపీ బ్రిజ్‌భూషణ్‌చరణ్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, మే 18, ప్రభాతవార్త
రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులు చేసిన ఎంపీ బ్రీజ్ భూషన్ చరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాల కవిత డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో భారత జాతీయ మహిళా సమైఖ్య నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో బిజెపి ఎంపి రెజ్లింగ్ చైర్మన్ బ్రీజ్ భూషన్ చరణ్‌సింగ్, క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన అతన్ని కఠినంగా శిక్షించాలని ఎంపీ పదవి నుంచి తొలగించి బిజెపి పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల కవిత మాట్లాడుతూ బిజెపి పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని యావత్ భారతదేశం మొత్తం క్రీడాకారులపై జరిగిన లైంగిక వేదింపులను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తూ ఉన్నా ప్రధానమంత్రి మోడీ పట్టించుకోవడం లేదని కేరళలో 30వేల మంది లవ్ జీహద్ తీసుకున్నారని అసత్య ప్రచారం చేసుకుంటూ గుజరాత్‌లో 40వేల మంది మహిళలు మిస్సింగ్ అయ్యారని చట్టం చెబుతూ ఉంటే తన సొంత రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపకుండా మహిళలపై అత్యాచారం చేసే బిజెపి నాయకులను కాపాడుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఇప్పటికైనా అత్యాచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని లేకుంటే రానున్న రోజుల్లో బిజెపి పాలనకు చరమగీతం పాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు చెట్టి మమత సింగారపు శైలజ, మహిళా సమైక్య నాయకులు వడ్లకొండ యశోద, కమల, అరుణ, హంస మంజుల, మాతంగి అనూష, ఎండి, పర్వీన, సోని, సింగారపు ప్రమీల, బక్కి జ్యోతి అయితే రజిత, తదితరులు పాల్గొన్నారు.





# పిట్టల రవీందర్‌ను కలిసిన ఎమ్మెల్యే, ఎన్ఆర్ఐ

దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త
తెలంగాణ స్టేట్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటి ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమింపబడిన పిట్టల రవీందర్‌ముదిరాజ్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి నూతనంగా చైర్మన్ అయిన సందర్భంగా పిట్టల రవీందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యావంతుల వేదిక కన్వీనర్ ప్రొ. చింతకాయల దినేష్‌కుమార్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ తెలిపారు.



# ములుగు వార్త

## ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, మే 18, ప్రభాతవార్త :



ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ఆరోగ్య సంబంధిత శాఖ అధికారులతో ఆమె గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి సోమ, మంగళ, బుధవారాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఏటూరునాగారం లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 35 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు క్యాన్సర్ లక్షణాలు ఉన్న సంబంధిత సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పొగాకు, గుట్కా, పొగ తాగే వ్యక్తులు క్యాన్సర్ పరీక్షలు విధిగా పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. అత్యాధిక యంత్రాలతో పాటు ప్రతిమ ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉంటారని ఆమె తెలిపారు. పరీక్షలు పూర్తిగా ఉచితమని, ముందస్తు రిజిస్ట్రేషన్ ఏమి లేదని, నేరుగా వైద్య కేంద్రానికి రావచ్చని ఆమె పేర్కొన్నారు. ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు జిల్లా ప్రజలకు వ్యాప్తి చేసేలా అధికారులు ప్రచారం విస్తృతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రతిమ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దళిత బహుజన రాజ్యాధికారమే మారోజు వీరన్న లక్ష్యం

**సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య**



ములుగు, మే 18, ప్రభాతవార్త : దళిత బహుజన రాజ్యాధికారమే మారోజు వీరన్న లక్ష్యమని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేశబోయిన సాంబయ్య యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారోజు వీరన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. దళిత బహుజన సామాజిక వర్గాలను కాపాడు కోవడం. దళిత బహుజన శక్తులను అంబేద్కర్ పూలే ఆలోచన విధానంతో ఓటు హక్కు అనే ఆయుధం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలసిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. దళిత బహుజనులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. కుల దామాషా ప్రకారం రాజ్యాధికారం కావాలనే కాన్సెప్ట్‌తో పోరాటం చేసిన వీరన్న స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కోరే రవి యాదవ్, ముస్లిం న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ రఫతుల్ల, లంబాడీ న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు అజ్మీర మంజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాజేందర్ నాయక్, ఒడ్డాల బుచ్చయ్య యాదవ్, మేదరి బిక్షపతి ముదిరాజ్, నాయకులు బాదావత్ వీరన్న నాయక్, కెలోత్ రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ములుగు ఎమ్మెల్యే సీతక్క**

ములుగు, మే 18, ప్రభాతవార్త :



రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగులో నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 1200 మంది ప్రాణా త్యాగం చేశారని చలించి పోయిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, ఎన్నికల ముందు కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, దేశంలోనే రెండవ స్థానంలో ఉందని అన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ ములుగు లో ఈ నెల 20 న ఏర్పాటు చేస్తున్న మెగా రక్త దానం శిబిరం విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ లేదని, కల్తీ ఎరువులు, పురుగు మందులు, కల్తీ విత్తనాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన చెందారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 20 లక్షలు ఆర్థిక సాయం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 20 జిల్లా కేంద్రంలో చేపట్టే మెగా రక్త దానం శిబిరానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నాయకులు షకీల్, రవి యాదవ్, యాసం రవికుమార్, చింతనిప్పుల బిక్షపతి, ల్యాద శ్యాం రావు, ఇమ్మడి రాజు యాదవ్, సారయ్య, కొండల్ రెడ్డి, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ఎస్సై ఎస్.కె తాజోద్దీన్**

**మండల వ్యవసాయాధికారి కళ్యాణి**

వెంకటాపూర్, మే 18, ప్రభాతవార్త :




నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, పురుగు మందులు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయాధికారిణి కళ్యాణి అధ్యక్షతన గురువారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపు యజమాను లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మరాదని, రైతులను మోసం చేయరాదని ఆయన తెలిపారు. మండల వ్యవసాయాధికారిణి కళ్యాణి మాట్లాడుతూ డీలర్లు తమ స్టాక్ వివరాలను, ధరల వివరాలను స్టాక్ బోర్డులో రోజువారీగా అప్‌డేట్ చేయాలని, కంపెనీ నుంచి వచ్చే సరుకులను ఇన్‌వైస్ తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు గాని పురుగు మందులకు, ఎరువులకు గాని తప్పనిసరిగా బిల్ ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. హెచ్.టి విత్తనాలను, అన్ ఆథరైజ్డ్ కంపెనీ విత్తనాలను అమ్మితే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీలర్లు మిల్కూరి ఐలయ్య, చీకుర్తి రమేష్, బాషబోయిన ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు



ఏటూర్‌నాగారం, మే 18, ప్రభాతవార్త: వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ములుగు జిల్లా వీఆర్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు ములుగు ఎమ్మెల్యే సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ డిమాండ్‌లైన ఉద్యోగ భద్రత కల్పించాలని, 57 సంవత్సరాలుదాటిని వీఆర్ఏల పిల్లలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు కుమ్మరి వెంకటయ్య, గద్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల స్టిచింగ్ పరిశీలించిన



వెంకటాపూర్, మే 18, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రంలో స్కూల్ యూనిఫాం స్టిచింగ్ ను జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు అర్శం రాజు, సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ లు పరిశీలించారు. విద్యార్థులకు యూనిపాంను సకాలంలో అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఐఎస్ కో ఆర్డినేటర్ కరుణాకర్, సీఆర్పీ కుమార్ పాడియా తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం

ములుగు, మే 18, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని భూపాల్ నగర్ చెందిన అలువాల ప్రతాప్, గొర్రె భద్రయ్య, గొర్రె సంతోష్‌లకు చెందిన 5 ఎకరాల మొక్కజొన్న పంట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గ్రామానికి చేరుకొని రైతులను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొని, వారికి ధైర్యం నూరిపోశారు. సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని, బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రాజి రెడ్డి కొమురా రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణా రెడ్డి, నాయకులు అనంత రెడ్డి, అర్శం సురేందర్, అలువాల సురేష్, ఊర సురేందర్ రెడ్డి, గడ్డం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**బద్ది సంపత్ కుటుంబానికి పరామర్శ**

మంలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన ఫారెస్టు అధికారి బద్ది సంపత్ మరణించగా గోవింద్ నాయక్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే జవహర్ నగర్ గ్రామానికి చెందిన రమణా నాయక్ మృతి చెందగా ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



జనగామ వార్త

# లక్ష్యసాధన దిశగా కృషిచేయాలి : ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



**జనగామ టౌన్, మే18 ప్రభాతవార్త :**
లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కృషిచేయాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సూచించారు. గురువారం పీఆర్టఈయు టీఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి సమన్వయంతో స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్‌లోజరిగిన పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లానుంచి 10 జీపీఎ సాధించిన 14మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అత్యధిక శ్రద్ధతో ఈసంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమమైన ప్రతిబ కనబరిచి జిల్లాస్థాయిలో మండలస్థాయిలో అవార్డులు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఈ విధంగా అత్యున్నత ఫలితాలు సాధించడం, ఈ ఫలితాల సాధనకోసం కృషిచేసిన ఉపాధ్యాయులు అభినందనీయులు అనికొనియాడారు. ఈసందర్భంగా వారు విద్యార్థులలో ఉన్నటువంటి ఆసక్తిని గమనించి వారు లక్ష్యసాధన దిశగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క అభ్యున్నతికోసం ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి అత్యుత్తమ ఫలితాల సాధనకు ముందుండాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు గాను పీఆర్‌టీయు టీఎస్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డిని, ప్రధాన కార్యదరన్శి నూకల ఎల్లారెడ్డిలను వారు అభినందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, డీఈవో కె.రాము, పెద్ది వెంకటనారాయణ, కల్నల్ మాచర్ల భిక్షపతి, కనుకరాజు, ఎంఈవోలు భగవాన్, ఎ.చంద్రారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు ఆత్మహత్యాయత్నం

**- ధాన్యం బస్తాలను తగులబెట్టిన రైతులు**
**- అధికారులు స్పందించి మిల్లర్లపై ఒత్తిడి తేవాలని డిమాండ్**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే18 ప్రభాతవార్త :**
మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో మిల్లర్ ధాన్యం కొనుగులు చేయడంలేదనే మనస్థాపంతో కామల్ల వెంకటయ్య అనే రైతు ఆత్మహత్యాయత్నం చేయగా అక్కడే ఉన్న తోటి రైతులు అతడిని వారించారు. అనంతరం ఆగ్రహం చెందిన రైతులు ధాన్యం బస్తాలను తగులబెట్టి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రైతులు మాటాడుతూ తమధాన్యం దిగుమతి చేసుకోవడానికి అధికారులు జనగామలోని వెంకటేశ్వర రైస్ మిల్లును కేటాయించడం జరిగిందన్నారు. ఆ మిల్లు యజమాని వారంరోజుల నుంచి తమ ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడే లేదని వాపోయారు. వానాకాలం సమీపిస్తున్న తరుణంలో తమకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిల్లర్‌పై ఒత్తిడి తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో ఆత్మహత్య చేసుకోవడం ఖాయమని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోనెల వెంకన్న, గాండ్ల రాజు, ఆకుల ఇంద్రసేనా, సత్యనారాయణ, నీలగట్టయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**చిల్పూర్, మే18 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో ఎన్‌హెచ్ఎం నిధులు రూ.20లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో తాను వైద్య ఆరోగ్యశాఖమంత్రిగా ఉన్న సమయంలో వరంగల్‌కు కాళోజీ హెల్త్ యూనివర్శిటీని తీసుకరావడం డాక్టర్‌గా నా పూర్వజన్మ సుకృతమన్నారు. అలాగే కేసీఆర్ నాయకత్వంలో వరంగల్‌లో రూ.1116కోట్ల అంచనా వ్యయంతో 24అంతస్తులు, రెండువేల పడకల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుండడంతో ఈరోజు వరంగల్ హెల్త్‌హబ్‌గా తయారైందన్నారు. కేసీఆర్ ఆశీర్వాదం, ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావు సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ ఉన్నతశ్రేణి ఆస్పత్రిలో రీనల్ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం, ప్రభుత్వ ఆస్పత్రికి పోస్ట్ మార్చురీ సెంటరన మంజూరు కావడం, అదేవిధంగా జఫర్‌గడ్ ప్రభుత్వ ఆస్పత్రికి నాలుగు కోట్ల వ్యయంతో అప్‌గ్రేడ్ కావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి నూతన బిల్డింగ్ మంజూరు కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, రంగు హరీస్, పొలపెల్లి రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి కుటుంబానికి ప్రెస్‌క్లబ్ చేయూత



**లింగాలఘణపురం, మే18 ప్రభాతవార్త :**
తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన కారంపురి శ్రీనివాస్ కుటుంబానికి గురువారం లింగాలఘణపురం మండల ప్రెస్‌క్లబ్ రూ.5వేలు ఆర్థికసాయం అందచేసి చేయూతను అందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొడ్డు వెంకన్న నేతృత్వంలో కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జానకిరాములు, జనరల్ సెక్రటరీ రేగు యాదగిరి(గిరి), ట్రెజరర్ కర్రె వీరయ్య, కార్యవర్గ సభ్యులు ఇటుకల బాలకృష్ణ, బొడ్డు రంజిత్, బర్ల శ్రీనివాస్, గాదె కిరణ్‌కుమార్, శాడ పరుశరాములు, మైదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**పాలకుర్తి, మే18 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంచుప్పుల గ్రామంలో ఉచిత కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటివెలుగు శిబిరంలో కంటి చూపును పరీక్షించడంతోపాటు కంటి అద్దాలు ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ప్రభుత్వమే ఉచితంగా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, ఎంపీడీవో అశోక్‌కుమార్, సర్పంచ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య వారోత్సవాల కార్యక్రమాలను తనిఖీచేసిన అదనపు కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**
గురువారం ఉదయం జనగామ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోజరుగుతున్న ప్రత్యేక పారిశుధ్యకార్యక్రమాలను, ఇతర అభివృద్ధి పనులను సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా దేవరుప్పల మండలం సింగరాజుపల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను, నర్సరీని తనిఖీచేశారు. అలాగే పెద్దపహాడ్‌లోని రైస్‌మిల్లును తనిఖీ చేశారు. జనగామ పట్టణంలోని మున్సిపల్ యాక్షన్‌ప్లాన్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ రజిత తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను గ్రామపంచాయతీ, మున్సిపల్, సంబంధిత విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట డీఎస్‌వో రోజారాణి, మున్సిపల్ కమిషనర్ రజిత, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## వనిత క్లబ్ గ్రేటర్ జనగామ కార్యవర్గం ప్రమాణస్వీకారం



**జనగామ టౌన్, మే18 ప్రభాతవార్త :**
వనిత క్లబ్ గ్రేటర్ జనగామ కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం జనగామలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ ఇంటర్నేషనల్ అధ్యక్షులు అయిత రాములు మాట్లాడుతూ జనగామలో మహిళ క్లబ్ ఏర్పాటు చేసేందుకు చాలా సంతోషదాయకమని, ముందుముందు వనిత క్లబ్ వారు ఎన్నో సేవాకార్యక్రమాలు చేయాలని, ఇంటర్నేషనల్ నుంచి ఫండ్ తెప్పించి సేవా కార్యక్రమాలను చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షురాలు డా.మాధవంశెట్టి వరూధిని, కార్యదర్శిరాలుగా గంగిశెట్టి అనూజ, కోశాధికారులుగా పులిగిల్ల నాగమణి, కార్యవర్గంను ముఖ్యఅతిథి చేతులమీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలు వరూదిని వనిత క్లబ్ జనగామ నుంచి ప్రభుత్వ జూనియర్ కో ఎడ్ కళాశాల ధర్మకంచ సీఈసీ కాలేజీ టాపర్ విఘ్నేశ్‌కు ఉన్నత చదువుల నిమిత్తం రూ.5వేలు అందచేశారు. కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్‌లు దొడ్డ మోహన్‌రావు, గార్లపాటి సంతోష్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, పబ్బతి సునీత, సాంబమూర్తి, గార్లపాటి వెంకటేశ్వర్లు, నిఖిల్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, గట్టు వెంకటేశ్వర్లు, పడకంటి రవీందర్, అశోక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ కార్యకర్తలతో డివిజన్లలో ఆత్మీయ సమ్మేళనాలు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12, 22, 23 డివిజన్లలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ కావటికవిత రాజయాదవ్, 22వ డివిజన్ ఇంచార్జి మావురపు గీత విజయ్ భాస్కర్‌రెడ్డి, 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇంచార్జి యెలుగం లీలావతి సత్యనారాయణ వీరి నేతృత్వంలో డివిజన్ల వారిగా భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనం గురువారం దేశాయిపేటలోని సీకేఎం కళాశాల మైదానం వేదికగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి పసునూరి దయాకర్‌రావు, మాజీ ప్రభుత్వ విప్ బోడకుంట్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కేసిఆర్ ఆశీర్వాదంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంచామని కేసిఆర్ చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ సాధించారని, సాధించిన తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని ఇందులో భాగంగా 11వందల కోట్లతో హాస్పిటల్, 240 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, కలెక్టరేట్, మాడ్రన్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, అద్భుతమైన సీసీ రోడ్లు, కార్మిక భవనాలు, 75 కోట్లతో బస్టేషన్, విద్యలో భాగంగా 7 గురుకుల పాఠశాలలో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఒక సామాన్యుడైన నన్ను ఎమ్మెల్యేగా చేసిన ఘనత కేసిఆర్‌ది అని కేసిఆర్ అవకాశం కల్పించి కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేగా చేస్తే ప్రజల కోసమే పనిచేస్తున్నామన్నారు. ఒక పేదింటి బిడ్డ ఎమ్మెల్యే అయితే ఈ నియోజకవర్గం ఏవిధంగా అభివృద్ధి జరిగిందనేది మీ కళ్ల ముందు ఉందని బోడకుంట్ల వెంకటేశ్వర్లు గతంలో సైతం నాకు అన్ని విదాలుగా అండగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ రెండు సార్లు నగర అధ్యక్షునిగా మేయర్, ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం నాకు దక్కిందని కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాన్పు నుండి కాటి వరకు అంతేకాకుండా ఆసరా, రైతుబంధు, రైతుబీమా ఇలా చెప్పుకుంటూ పోతే కొన్ని వందల పథకాలు ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసిఆర్ అని ఆయన మహోన్నతమైన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో 28 వేల మెజారిటీ ఇచ్చారని ఈసారి తూర్పు నియోజకవర్గం అభివృద్ధి సాక్షిగా 50వేల మెజారిటీ ఇచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కానుక ఇస్తానని నియోజకవర్గంలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రానున్న జూన్ 2 నుండి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాల ప్రణాళిక సిద్ధమైందని అహర్నిషలు అభివృద్ధిని ఆకాంక్షించే మంత్రి కేటిఆర్‌ను ఎప్పుడు నిధులు అడిగినా కాదనకుండా ఇస్తున్న ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవను చూపించిన జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో 38వందల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు బ్రతుకులు బాగుపడాలనే సంకల్పంతో అహర్నిషలు పనిచేస్తున్నానని ఇప్పుడు కనిపించే కొందరు నాయకులు ఈ ప్రాంతంపై అవగాహన లేని వారు, ఈ ప్రాంతానికి చెందని వారు ఎమ్మెల్యే కావాలి, అందలమెక్కి సంపాదించుకోవాలనే తపన తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఏనాడు లేదన్నారు. కేసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు క్లుప్తంగా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, రాజకీయ ప్రముఖులు, పిఎసిఎస్ చైర్మన్లు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

### కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ కుటుంబం
### కేసిఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
### కేసిఆర్, కేటీఆర్ నాయకత్వంఒల నియోజకవర్గలో అద్భుత ప్రగతి
### తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని
### పాల్గొన్న ఎంపి, ప్రభుత్వ మాజీ విప్








# వేసవి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 18:**
వేసవి సెలవుల్లో గ్రామాలకు విడదీ ప్రాంతాలకు వేళ్లేముందు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తూ చుట్టు ప్రక్కల వారికీ స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ అన్నారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం రూపొందిచిన కరపత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చోరీల నివారణకు ప్రజలకు పలు సూచనలు చేసారు. వేసవి సెలవుల్లో గ్రామాలకు వెళ్ళేవారు ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును భద్రపర్చుకోవాలని బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలని సూచించారు. ఎక్కువరోజులు విహార యాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని సూచించాలి, పనిమనిషి వుంటే రోజు ఇంటి ముందు శుభ్రం చేయమనాలని తెలిపారు. విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదని ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఐపిసిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చని అన్నారు. ఎట్టి సరిస్థితుల్లో బయట గేటు తాళం వేయకూడదు, లోపలి నుండి బేడం పెట్టాలని ఇంటిలోపల, బయట లైటు వేసి ఉంచాలని అన్నారు. అపార్ట్మెంట్లో కాలనీల్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్, ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలని అన్నారు. ప్రజలు పోలీసులు సమన్వయంతో పనిచేస్తే చోరీలను నియంత్రించ వచ్చని అన్నారు. ఎవరైన కాలనీల్లోని, ఆఫార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కోత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100, వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 87126852894. క్రైమ్ డిసిపి నంబర్ 8712685103, క్రైమ్ ఏసిపి నంబర్ 8712685135, సిసిఎస్ ఇన్స్పెక్టర్ 8712685136. సమాచారం అందించగలరని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో క్రైం డిసిపి మురళీధర్, ఈస్ట్ జెన్ డిసిపి కరుణాకర్, క్రైం ఏసిపి దేవిడ్ రాజు, కాజేపేట ఏసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి తిరుమల్, సిపిఎస్ ఇన్స్పెక్టర్ ఎల్.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ యుద్ధ ప్రాదిపతికంగా నిర్వహించాలి

## ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి

**వరంగల్ ప్రభాతవార్త మే 18:**
పర్యావరణ పరిరక్షణ యుద్ధ ప్రాదిపతికంగా ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి పిలుపునిచ్చారు. గురువారం 41 డివిజన్ రజకవాడ, 32వ డివిజన్లోని ఎస్.ఆర్.ఆర్ తోట 2 అంగన్వాడి కేంద్రంలలో కేంద్రప్రభుత్వం చేపట్టిన మేరీ లైఫ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వర్షపునీరు, రక్షిత మంచి నీరు గురించి వివరిస్తూ నీటిని పొదుపు చేసుకోవటం తరచూ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఎరువులు లేని ఆకుకూరలు కూరగాయలు పెరటి తోటలో పెంచుకోవాలని, రోజు తీసుకునే ఆహార పదార్థాలలో చిరుధాన్యాలు ఒక్కపూటైనా తీసుకోవాలని అన్నారు. ఇంటి ఆవరణలో ఉన్న స్థలంలో ఔషధ మొక్కలైన తులసి, అశ్వగంధ, నిమ్మ, కరివేపాకు తదితర మొక్కలను పెంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్స్‌లను ప్లాస్టిక్ పాత్రలను ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంబధించిన ప్రతిజ్ఞ చేయించి అంగన్వాడి టీచర్లు వారి ఏరియాలోని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర పర్యవేక్షణ సభ్యులు తల్లులు, బాలికలు, పిల్లలు అంగాన్వాడీ టీచర్లు రాధా సునీత పాల్గొన్నారు.



# దళితబంధు దళారుల పాలు




**ఖిలావరంగల్, మే18, ప్రభాతవార్త**
రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పతకం దళారులపాలైందని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ ఆరోపించారు. గురువారం తమ్మెరభవన్‌లో ఏలేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడితే కాపాల కుక్కలా ఉంటానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని, పేదలకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ప్రజలను సిఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. దళితబంధు అర్హుల ఎంపిక మంత్రులు, ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల్లోకాకుండా గ్రామసభలో అర్హులను ఎంపిక చేయాలన్నారు. ప్రతి దళితునికి దళితబందు ఇవ్వాలన్నారు. దళితబంధు లబ్ధిదారుల నుండి అధికారపార్టీ నేతలు లంచాలు వసూలు చేయడం మానుకోవాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో స్వాతంత్ర్యం వచ్చిన 75ఏళ్ల తర్వాత కూడా దళితులు తీవ్ర వివక్షతకు గురికావడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జన్ను రవి, బద్రి, రమేష్, సుధీర్, ఆరోగ్యం, సుప్రియ, యాకయ్య, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డబల్‌బెడ్ రూమ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లోని దేశాయిపేటలో తూర్పు జర్నలిస్టుల కోసం నిర్మిస్తున్న డబల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చివరి దశలో ఉన్న సందర్బంగా పనుల పురోగతిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావటి వకిత, అద్యక్షుడు సోల రాజు, రాజుపటేల్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వేతన, అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నేడు 11వ వేజ్‌బోర్డు 10వ కమిటీ సమావేశం కోల్ కత్తాలో జరుగనుందని, ఇందులో మెరుగైన వేతన, అలవెన్స్‌ల ఒప్పందానికి బిఎంఎస్ కృషి చేస్తుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్ షాప్‌లో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 19శాతం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ చారిత్రాత్మకమైన ఒప్పందమని, ఇందుకు బిఎంఎస్ కృషి, కార్మికుల పోరాటాల వల్లనే సాధ్యమైందని అన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయివేణి తిరుపతి, తుమ్మ గట్టయ్య, రేణికుంట్ల శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, నూతి శ్రీమన్నానారాయణ, సల్వాజ్ మనోహర్ రావు,



బానోతు రంజిత్ కుమార్, జెల్ల తిరుపతి, ఎల్లావుల కోటయ్య, పోతరాజు భాస్కర్, ఆరెల్లి వెంకటరాజం, చీకట్ల మల్లేశం తదితరులున్నారు.

## ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు ఐఎన్‌టియుసి నేతల వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో యూనియన్ వైస్‌ప్రెసిడెంట్ కచ్చుకాయల సదానందం ఆధ్వర్యంలో జిడికె 2, 2ఎ, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రాజెక్టులో ప్రవేశ పెట్టిన ప్రైవేట్ షవల్, డోజర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, వేసవి దృష్ట్యా కార్మికులకు పని ప్రదేశాల వద్ద మజ్జిగ ప్యాకెట్లు అదనంగా ఒకటి ఇవ్వాలని, రంజన్ల ద్వారా తాగునీటిని అందించాలని, ఓఆర్ఎస్ పంపిణీ చేయాలని, రెస్ట్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. వినతి అందించిన వారిలో నాయకులు టైసన్ శ్రీను, పోతరబోయిన సమ్మయ్య, అన్వేష్, బూర జగన్మోహన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, దేవేంద్రచారి, జనగామ రాజేశం, సుంకరి మొగిలి, జన్ను మహేష్, తిప్ప రావు, రాజు, తాళ్ల కుమార్, పృథ్వీ రెడ్డి, అక్కపాక సంపత్, సొల్లూరి సతీష్, జనగామ స్వప్న తదితరులున్నారు.

## యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ అధ్యక్షునిగా శ్రీనివాస్



గోదావరిఖని, ప్రభాతవార్త.

యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా కుకట్ల శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ యువజన కాంగ్రెస్ 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా కుకట్ల శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఈ నియామకపు ఉత్తర్వులను కుకట్ల శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా 5వ ఇంక్లయిన్ పట్టణ కమిటీ పరిధిలోని అయిదు డివిజన్లలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయడంతోపాటు, రానున్న రోజుల్లో రామగుండంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చుక్కల శ్రీనివాస్, పాతపనల్లి రవి యాదవ్ తదితరులున్నారు.

## యువశక్తిని మేల్కొలిపే దిశగా ఆన్‌లైన్ క్విజ్



గోదావరిఖని, ప్రభాతవార్త.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి రవి యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజస్విని తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ వాల్ పోస్టర్‌ను యువజన కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పోటీ పరీక్షకు రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఎస్ఎంఎస్‌ను పొందేందుకు 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, ఈ పోటీ పరీక్ష జూన్ 2వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని, మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్ ఫోన్, 3వ బహుమతిగా ట్యాబ్‌లేట్‌తోపాటు ప్రోత్సాహక బహుమతులుంటాయని తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో నాయకులు చుక్కల శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్, ఎంచర్ల మహేష్, అడప సాయి కిరణ్, దూళికట్ట సతీష్, మాదరవేన కిరణ్, పీక శివ, లడ్డూ, ఎన్ఎస్‌యుఐ నాయకులు మెంటం ఉదయ్, బైరి మల్ల దుర్గా, ఊదరి నరేష్, చెన్న శ్రీనివాస్, వేముల రఘు, సకినాల అరుణ్, రామ్ తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన జడ్పిఫ్లోర్‌లీడర్



నెక్కొండ, మే 18, ప్రభాతవార్త

మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన పిట్టల రామసస్వామి కుమారుడు శ్రీనాథ్- వాసవి వివాహ రెసెప్షన్ వేడుకకు జడ్పిఫ్లోర్లలీడర్ పెద్ది స్వప్న హాజరై వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చార్ల పెద్ద శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి దశ దిన కర్మకు హాజరై నివాళ్లర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, సొసైటి చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, సర్పంచ్ గీతా భాస్కర్, నాయకులు మోహన్‌రెడ్డి, భద్రయ్య, సుధీర్‌రెడ్డి, మాంరపల్లి కొమ్మాలు, రాజు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాల్లో అధిక పార్టీ నేతల అనుచరులు

- కోట్లల్లో సహజ సంపద దోపిడీ
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- బిజెపి నేత పల్లె సదానందం ధ్వజం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న అక్రమ మట్టి వ్యాపారం వల్ల కోట్ల రూపాయల్లో డబ్బులు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల జేబుల్లోకి వెళ్తున్నాయని బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆరోపించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో ఇటుక బట్టి యాజమానులు ఎలాంటి వే బిల్లులు, అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారని, ఇదే విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని, దీంతో పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. తెల్లారితే ఒకరిపై మరొకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు బినామీ పేర్లతో తమ అనుచరుల పేరు మీద మట్టి మాఫియాను పెంచి పోషిస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమ మట్టి దందాల వల్ల గ్రామ పంచాయతీలకు చెందాల్సిన గ్రాంట్లు అందడం లేదని వివరించారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆ ధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ సంపాదనను పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధి నిజాయితీగా పాటుపడాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలకు సదానందం హితవు పలికారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పర్శ సమ్మయ్య, జిల్లా నాయకులు పెండ్యాల కుమార్, కోదాటి వెంకటేశ్వర్ రావు, వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, తదితరులున్నారు.

## సిటీ కేబుల్ 10టివి విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన

### టియూడబ్ల్యుజెహెచ్ 143 ఎండపల్లి యూనియన్

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన 10టివి విలేఖరి బాలసాని చంద్రమౌళి గౌడ్ అమ్మమ్మ బొమ్మగాని మధురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను గురువారం ఎండపల్లి మండల టీయూడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ సభ్యులు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులు బొమ్మగాని వెంకట్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, తిరుపతిగౌడ్‌లను టీయుడబ్ల్యుజెహెచ్ 143 యూనియన్ అధ్యక్షుడు నాగసముద్రాల శ్రీనివాస్ విశ్వకర్మ, ప్రధాన కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్‌చేనేత, ఉపాధ్యాక్షుడు బెత్తపు లక్ష్మిరాజం, కంటె ప్రశాంత్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్, మే18 ప్రభాతవార్త : జఫర్‌గఢ్ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి.శంకర్‌నాయక్‌ను బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కడియం యువసేన నాయకులు మర్యాదపూర్వంగా కలిసి ఎస్ఐ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాజేష్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గోనె జయపాల్‌రెడ్డి, గాదెపాక అనిత, సుధాకర్‌బాబు, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, భూక్య పార్వతి రవి, మంద మల్లయ్య, ఎంపీటీసీలు బదావత్ దేవందర్, పురుమాని రజాక్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ కొత్త సాంబరాజు, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుమగంటి నాగరాజు, మండల అధ్యక్షులు యాట అశోక్, అప్పిడి మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బానోతు గోపి, బానోత్ చిన్న పాల్గొన్నారు.




# బంధాలకు ప్రగతి బాటలు ..!

**-రూ.2.10 కోట్లతో పూర్తి అయిన వంతెన నిర్మాణం పనులు -రోడ్డు వేసేదే ఆలస్యం వర్షాకాలం సైతం రాకపోకలు -బీటీ రోడ్డు నిర్మాణానికి మరో రూ.20కోట్ల నిధులు -కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో బంధాలకు ప్రగతి వెలుగులు**

తాడ్వాయి, ప్రభాతవార్త : బాహ్య ప్రపంచానికి దూరంగా అడవిలో గుట్టల మధ్యలో గల గిరిజనులు నివసిస్తున్న బంధాలకు ప్రగతి బాటలు పడ్డాయి. 500ల సంవత్సరాల ఏండ్ల తరబడి గిరిజనులు నివసిస్తున్న ఈ గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. వాగులపై వంతెనలు లేవు. వర్షాకాలం వచ్చిందంటే వాగులు పొంగి ప్రవహిస్తాయి. కాళీ నడకన రావాల్సిందే. ఎట్టకేలకు బంధాల సర్పంచ్ ఉయికే మోహన్‌రావు, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య దృష్టికి పోచాపూర్ వాగుపై వంతెన నిర్మించాలని కొడిశెల క్రాస్ నుండి బందాల వరకు బీటీ రోడ్డు నిర్మించాలని వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో పోచాపూర్ వాగుపై వంతెన నిర్మించాలని రూ.2.10కోట్లను మంజూరుచేశారు. ఈ నిధులతో పనులను ప్రారంభించారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా పనులు ప్రారంభించి వంతెన నిర్మాణం పూర్తి చేశారు. ఆర్ అండ్ బీ శాఖ డీఈ రఘువీర్, ఏఈ ప్రమోద్, ఎస్ఈ వెంకటేశ్వర్లు పనులను పర్యవేక్షించి తొందరగా పూర్తి అయ్యే విధంగా కృషి చేశారు. కాంట్రాక్టర్ కూడా పట్టుదలతో అందరి సహకారం తీసుకుని వంతెన నిర్మాణం పూర్తి చేశారు. దీంతో గిరిజనులకు ఎలాంటి ఆటంకం లేకుండా రాకపోకలు సాగుతున్నాయి. అదేవిధంగా కొడిశెల క్రాస్ రోడ్డు నుండి పోచంపురం మీదుగా బంధాల నుండి బొల్లెపల్లికి బీటీ రోడ్డు నిర్మాణానికి గాను మరో రూ.20కోట్లను మంజూరు చేశారు. టెండర్లను పూర్తి చేసి పనులు



చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. అంతేకాకుండా దట్టమైన అడవుల్లో నివసిస్తున్న గిరిజనులకు ఆ గ్రామాలు ఏర్పడి 500ల సంవత్సరాలు కావస్తుంది. ఈ సమస్యను పాలకపక్షాల దృష్టికి తీసుకుపోయారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా సమస్యను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ప్రత్యేక శ్రద్ధతో వంతెన రోడ్డు నిర్మాణం పనులకు గాను పూర్తి బాధ్యత వహిస్తూ సమస్యను పరిష్కరించారు. దీంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ చిరకాల కోరిక నెరవేరిందని జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ సౌకర్యాలు

**ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు,**
**నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం**
**పాఠశాలల పున: ప్రారంభం నాటికి పంపిణీ**
**ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి**
**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**



ములుగు, మే 18, ప్రభాతవార్త : పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుకు ధీటుగా వసతులను కల్పించడంతో పాటు నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశానుసారం పాఠశాలల పున: ప్రారంభం రోజున విద్యార్థుల చేతుల్లో పాఠ్యపుస్తకాలు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, యూనిఫాంలు కూడా ముందుగానే అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో 510 పాఠశాలలు ఉండగా, 33,453 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరికి ఉచిత పాఠ్యపుస్తకాలు 2,24,120 అవసరం ఉందని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా ఇప్పటివరకు జిల్లాకు 91, 570 పుస్తకాలు చేరుకున్నాయని, ఇంకా 1,32,550 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికే మొదటి దశలో 125 పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో భాగంగా సౌకర్యాలను మెరుగుపరచడం జరిగిందని పాఠశాలలు తెరిచే లోపు పాఠశాలల విద్యార్థులకు సరిపడా యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫాంలు ఈ నెలాఖారుకల్లా కుట్టించేలా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈఓ ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందజేస్తామని అన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని ఆయన తెలిపారు. ఇటీవల వచ్చిన పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, ఇంటర్మీడియట్ లో కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ఆయన వివరించారు.

పాలకుర్తి వార్త

## బాధిత కుటుంబానికి ఇందిర ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్, మే18 ప్రభాతవార్త : డివిజన్‌కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సింగపురం అన్నమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈమేరకు గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర బాధిత కుటుంబ సభ్యుడైన సింగపురం వెంకటస్వామితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, ప్రశాంతి పాల్గొన్నారు.

## మాంసంవిక్రయ యజమానుల సంఘం ఎంపిక



పాలకుర్తి, మే18 ప్రభాతవార్త : పాలకుర్తి పట్టణ మేకలు, గొర్రెల మాంసం విక్రయ యజమానుల సంఘం అధ్యక్షులుగా పెండ్యాల రాములు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం నాయకులు చెప్పారు. మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంఘం సమావేశం చిలువేరు సోమనర్సయ్య అధ్యక్షతన సమావేశం జరగగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడుగా ఆంబోతు రవి, అధ్యక్షుడుగా పెండ్యాల రాములు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు గణేష్, కోశాధికారిగా ఎండి.రఫీ, కార్యవర్గ సభ్యులుగా ఎండి.నజీర్, ఎండి.ఖాజా, చిలువేరు సోమనర్సయ్య, కత్తుల కుమార్, జీడి సమనమయ్య, భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సంఘం నాయకులు చెప్పారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన ఆర్డీవో



స్టేషన్‌ఘన్‌పూర్, మే18 ప్రభాతవార్త : ఈనెల 17నుంచి 23వరకు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఏడురోజుల దినచర్యలో భాగంగా శివునిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆర్డీవో కృష్ణవేణి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, మురికి కాలువలలో పేరుకపోయిన మట్టిని తీయించాలని అధికారులకుసూచించారు. ప్రతీరోజు పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈసందర్భంగా శివునిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులపై ఆర్డీవో సంతృప్తిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీవో సుధీర్‌కుమార్, ఇప్పగూడెం గ్రామ ప్రత్యేకాధికారి రత్నాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్,పాల్గొన్నారు.

# బంచరాయితండ గ్రామ అవినీతిపై విచారణ చేపట్టాలి

**కురవి, మే18, ప్రభాతవార్త**

మండలంలోని బంచరాయితండా గ్రామపంచాయతీలో అవినీతికి పాల్పడుతున్న సర్పంచ్ శరత్‌పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆనోత్ దేవెందర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివో సరస్వతికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో రోడ్లు, సైడ్‌డ్రైనేజీ, స్మశానవాటిక రోడ్లు, విద్యుత్‌సౌకర్యం తదితర పనుల్లో నాణ్యత లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో వార్డులో సిసిరోడ్డు మధ్యలో కరెంటు స్థంభం ఉన్నా పట్టించుకోకుండా పై నుండి రోడ్డు



వేయించడం సిగ్గుచేటన్నారు. గ్రామ ప్రజలు ఇప్పటిదాకా తాగునీటి సౌకర్యానికి నోచుకోలేదన్నారు. తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించి మల్టీపర్పస్ వర్కర్‌లతో సంతకాలు చేయించి గ్రామసభలు పెట్టినట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను తన సొంత పనులకు వాడుకుంటున్నాడని ఆరోపించారు. పంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ స్థంభాలపై వీదిలైట్లు గత సంవత్సరం నుండి కరువయ్యాయని ఆరోపించారు. ఇట్టి విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామవాసులతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఉపాధిహామీని పటిష్టంగా అమలు చేయాలి

**కురవి, మే18, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాజోలు గ్రామంలోని దామెర చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పోరాడి సాదించుకున్న ఉపాధిహామి చట్టాన్ని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ యెడాది బడ్జెట్‌లో ఉపాధిహామికి రూ.30వేల కోట్ల నిధులు తగ్గించారని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన టెంట్లు, మంచినీరు, ఓఆర్ఎస్ పాకెట్‌లు కల్పించకుండా ఉపాధి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రేషన్‌కార్డు ద్వారా 16రకాల నిత్యవసర సరుకులు, సొంత నిర్మాణంలో ఇంటినిర్మాణం చేపట్టిన వారికి రూ.5లక్షలు, నిరుపేదలందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి షేక్ మల్సూర్, నాయకులు నాలం వెంకన్న, రాయల మనోహర్, అనిల్, సరోజన, సుభద్ర, చంద్రమ, సీతారాములు, పద్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తన ధరలను తగ్గించాలి

**బయ్యారం, మే18, ప్రభాతవార్త**

వర్షాకాలం పంట పత్తివిత్తనాల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం కోరారు. గురువారం మండల డిప్యూటి తహశీల్దారుకు ఎఐపికెఎస్ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో రైతాంగం పత్తిసాగు చేసుకుంటున్నారని ఇట్టి విత్తనాలపై కేంద్రంలో మోడి ప్రభుత్వం పాకెట్‌పై 43రూపాయలు పెంచడానికి బడా కంపెనీలతో ఒప్పందం చేసుకుందని దీంతో ప్రతి జిల్లా రైతాంగానికి రూ.8కోట్ల మేర నష్టం వాటిల్లనుందని పెర్కొన్నారు. ఆరుగాలం కష్టించే రైతులకు విత్తన పాకెట్‌లపై ధరలు పెంచడం రైతాంగం నడ్డి విరగొట్టే చర్య అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తివిత్తన ధరలపై తగు చర్యలు తీసుకొని వెంటనే పెంచిన ధరలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రైతాంగానికి రూ.లక్ష రుణమాఫి వెంటనే చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ పరికరాలు ఉచితంగా అందించాలని, సబ్సిడిలపై ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయాలని, నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత



ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, రైతుసంఘం నాయకులు నారాయణరెడ్డి, పూర్ణ రవి, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

------

# జేకే-5 ఓసీని సందర్శించిన సేఫ్టీ జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిని జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ జె.కుమారస్వామి గురువారం సందర్శించారు. ఈనెల 17 నుంచి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ మైన్స్ లో లైట్ మోటార్ వాహనాలు, వాటి కదలికలు, ఉద్యోగుల రవాణా కోసం ఇతర వాహనాలపై భద్రత అవగాహన పక్షోత్సవాలు అనే అంశంపై పక్షోత్సవాలను జేకే-5 ఉపరితలగనిలో నిర్వహిస్తున్న తీరును ఏరియా సేఫ్టీ అధికారి పంజాల శ్రీనివాసు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ లైట్ మోటార్స్ వాహన డ్రైవర్లు, వారికి క్వారీ కేటాయించిన పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేయాలని, వారు భారీ వాహనాలు తిరిగే ప్రదేశంలో లైట్ మోటార్ వెహికల్ తిరగరాదని, లైట్ మోటార్ వెహికల్ కొరకు కేటాయించిన ప్రదేశంలోనే వాటిని నిలుపాలని, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు వారి



వాహనము, అధికారులు సూచించిన వేగంతో (ఎస్వోపి) ప్రకారం మాత్రమే నడపాలని, తేలిక పాటి వాహన డ్రైవర్లు తమ వాహనం ఫిట్నెస్ లో ఉండేలా చూసుకోవాలని, ఎర్రజెండాను అమర్చాలని, డ్రైవర్లు తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, ఉద్యోగుల రవాణా కోసం అధికారులు తెలిపిన భద్రతా నియమాలను పాటిస్తూ జీరో హార్మ్ సింగరేణిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వి.కిషన్, డీవైపీఎం జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే సహించేది లేదు



**మరిపెడ, మే18, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జాచేస్తే సహించేది లేదని అట్టివారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. మడలంలోని తాళ్లఊకల్లు గ్రామంలోని మైసమ్మచెరువును కొంతమంది మట్టిపోసి ఫెన్సింగ్ చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని మైసమ్మ చెరువు సర్వే నెంబర్ 64లో 24ఏకరాల భూమి ఉండాలన్నారు. చెరువు ఆక్రమణకు గురికావడం వాస్తవమే అన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసుకోవాలి తప్పా వ్యాపారాలకు వాడుకోవడం నేరమన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు చెరువు పారకం ఎంతమేరకు ఎందో నికరంగా తేల్చి హద్దులు కేటాయిస్తామని హామి ఇచ్చారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ అధికారులు సంజీవ, నరేందర్, గ్రామ ప్రజలు శ్రీనివాస్, మల్లయ్య, నగేష్, ఉపేందర్, సురేష్, శ్రీను, రవి, కిరణ్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలి



**మరిపెడ, మే18, ప్రభాతవార్త**

ప్రభుత్వ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీరాజ్ స్పెషల్ ఎఈ ఆర్.సుగుణాకర్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డిపివో ధన్‌సింగ్, మాజి ఎంపిటిసి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక

**మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సినియర్ స్త్రీ,పురుషుల అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలకు క్రీడాకారులను ఈ నెల 21న జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో ఉదయం 8గంటలకు ఎంపిక చేయనున్నట్లు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ బాస నాగమణి గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ నెల 25,26తేదీల్లో ఖమ్మం పటేల్ స్టేడియంలో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులందరు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు జశ్వంత్‌కు నివాళులు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు పనికర జశ్వంత్‌యాదవ్ రెండో వర్ధంతిని ఇల్లెందు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు చాందావత్ రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు గోపాలకృష్ణలు మాట్లాడుతూ జశ్వంత్‌యాదవ్ చిన్న వయసులోనే తెదేపా కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వాడని, పార్టీ కేటాయించిన పనులు ఎంతో కీలకంగా వహించి పనిచేసే వారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌తివారి, జాని, ముక్కు శ్రీవేద్, వాసం వినీత్, శ్యామ్ పొదిల పాల్గొన్నారు.

# పల్లెదవాఖాన నిధులు గోల్‌మాల్

## -తక్కువ ఖర్చుకు ఎక్కువ బిల్లులు-విచారణ చేస్తే భాగోతం బయటికొచ్చేనా..?

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు కేంద్రప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకం ద్వారా ప్రతి గ్రామంలో పల్లెధవాఖానలను నిర్మాణం చేపట్టారు. అయితే నిర్మాణం పూర్తి అయిన పల్లె ధవాఖానలకు రంగులు, ధవాఖాన పేర్లు వ్రాయడం కోసం ఆ నిధులను కొంతమంది వైద్యులు తక్కువ ఖర్చుకు ఎక్కువ బిల్లులు నమోదు చేశారనే ఆరోపణలు వైద్యశాఖలోనే కొంతమంది అధికారులు, సిబ్బంది చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ మండలంలోని సుమారు 18పల్లె ధవాఖానలు మంజూరు కాగా అందులో కంబాలపల్లి ప్రాధమిక వైద్యఆరోగ్య కేంద్రం పరిధిలోనే 6పల్లె ధవాఖానలు మంజూరు కాగా అందులో మూడు పూర్తిఅయినట్లు వైద్యాధికారుల



ద్వారా అందిన సమాచారం. అలాగే మల్యాల ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం పరిధిలో 7మంజూరు కాగా అందులో 5పూర్తి కాగా రెండు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే పల్లె ధవాఖానకు బోర్డులు పెయింటర్‌తో వ్రాయించే సమయంలో సుమారు 10వేలు ఖర్చు కావాల్సి ఉండగా అందుకు 15వేల బిల్లు అయినట్లు ఆ రకంగా నిధులను తక్కువ పనికి ఎక్కువ బిల్లులు చేసి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే సంబందిత శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు పల్లె ధవాఖానలకు కేంద్రప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకం ద్వారా మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం అయ్యాయా కాలేదా అనే దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని వైద్యసిబ్బంది, ప్రజలు చర్చించుకుంటున్నారు.

**చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదు:**
**-ఉప జిల్లా వైద్యాధికారి అంబాల అంబరీష**

పల్లె ధవాఖానలకు ఏర్పాటు చేసే బోర్డులకు సంబందించిన బిల్లులు కేంద్రం ప్రభుత్వం నుండి మంజూరు కాలేదు. కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పల్లెధవాఖాన నిధులల్లో ఎలాంటి అవకతవకలు జరుగలేదు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి:బలరాంనాయక్

మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త

వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాంనాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ధాన్యం, మక్కల కొనుగోళ్లు వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలు జారిచేయాలన్నారు. ధాన్యాన్ని మిల్లర్లు బి గ్రేడు ధాన్యంగా తీసుకుంటున్నారన్నారు. దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని మిల్లర్‌ల తీరుతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై వెంటనే స్పందించి మిల్లర్లకు ఆదేశాలు జారిచేయాలన్నారు. మిల్లర్లు తరుగు పేరుతో లారికి 2క్వింటాళ్ల తూకమును తగ్గిస్తున్నారన్నారు. సకాలంలో తూకం వేసిన



ధాన్యాన్ని మిల్లర్లు అప్‌లోడ్ చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇప్పటివరకు రైతుకు రుణమాఫి కాకపోవడంతో నూతన పంట రుణం తీసుకోవడంలో సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ విలీన గ్రామాలలో నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారివెంట మహిళా కాంగ్రెష్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సారి, టిపిసిసి సోషల్‌మీడియా కార్యదర్శి అంబాల శివకుమార్, బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ సీతారాంరెడ్డి, టిపిసిసి ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ల ప్రణయ్, అరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# భగీరథ పైప్‌లైన్ వేసి నీరందించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ కొత్తపైప్‌లైన్ వేసి ప్రతిరోజు నీరందించాలని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సిపియం ఆధ్వర్యంలో ఖాలీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్ భగీరథ మొదలు పెట్టి ఆరు సంవత్సరాలు కావోస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి పూర్తికాలేదన్నారు. వేసవికాలం వచ్చిందంటే ప్రజాప్రతినిధులు మాయమాటలు చెప్పి వెల్లదీస్తున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని దుయ్యబట్టారు. పాత పైప్‌లైన్‌కు మిషన్ భగీరథ పైప్‌లు లింక్ చేస్తే నీటి తాకిడికి అవి




ఎక్కడికక్కడే పగిలిపోతున్నాయని విమర్శించారు. 50డిగ్రీల ఎండలో ప్రజలు బావుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు కాలనీలకు నీటిపైప్‌లైన్ వేయలేదని వెంటనే పైప్‌లైన్ వేసి నీరందించాలని లేని పక్షంలో మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్ణపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, చీపిరి యాకయ్య, హేమానాయక్, యమగాని వెంకన్న, తోట శ్రీనివాస్, కుమ్మరికుంట్ల నాగన్న, బానోత్ వెంకన్న, సావిత్ర, ఉపేంద్ర, కళావతి, అనిత, రెహాన, అనూష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, మే18, ప్రభాతవార్త

ప్రభుత్వ మోడల్ కళాశాలలో ఇంటర్ సీట్ల భర్తీకి దరకాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ఈడి ప్రేమ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశాల కొరకు 10వ తరగతి పాసైన వారు ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిసి, బైపిసి, సిఈసి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 25వరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. మోడల్ కాలేజిలో విద్యార్థినిల కొరకు ప్రత్యేక హాస్టల్, ఉచిత టెస్టబుక్స్, యూనిఫామ్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కాలేజి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మాజి సర్పంచ్ మృతిచెందడం బాధాకరం

మహబూబాబాద్ రూరల్, మే18, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపిటిసి వెల్పుల వెంకన్నయాదవ్ మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం కేంద్ర మాజీ మంత్రి పొరిక బలరాంనాయక్ వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రియాజ్అన్సారి, టిపిసిసి సోషల్‌మీడియా కార్యదర్శి అంబాల శివకుమార్, సీతారాంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్, సుందర్‌నాయక్, శేఖర్, అరుణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ ఉచ్చులో పడొద్దు: ఎస్పి

మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త



ప్రజలు కస్టమర్ కేర్ నెంబర్‌ల కోసం ఇంటర్‌నెట్‌లో సెర్చ్‌చేసి ఆ నెంబర్లకు ఫోన్‌చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఇంటర్‌నెట్‌లో కస్టమర్ కేర్ నెంబర్ కోసం సెర్చ్ చేయగా సైబర్ మోసగాల్లు రకరకాల నెంబర్లు ఇచ్చి వారికి కాల్‌చేయగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ అంటూ మాయమాటలు చెప్పి మీకు మెసెజ్ చేయడంగాని, లింక్ పంపించి ఓపెన్ చేయమని చెప్పి డబ్బులు లాగేస్తారన్నారు. ఇటువంటి సైబర్ మోసగాల్ల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలంటే సోషల్‌మీడియా వేధికల ద్వారా వచ్చే అనధికార ప్రకటనలను, గూగుల్‌సెర్చ్ చేసి అందులోని నెంబర్లను గాని నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎవరైనా ఇలాంటి చిక్కులో పడితే వెంటనే 1930కి ఫోన్‌చేయడం లేదా సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## అటవీ అనుమతులు సత్వరమే పొందాలి

### -జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త



ఏజెన్సి ప్రాంత మండలాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అటవీ అనుమతులు తక్షణమే పొందాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఒసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లు,భవనాల శాఖ ఆధ్వర్యంలో గుంజేడు నుండి దుబ్బగూడ, భూపతిపేట నుండి కొత్తగూడ, కొత్తగూడ నుండి పాకాల రోడ్ల అనుమతులు పొందాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 6రోడ్లుకు ప్రతిపాధనలు అందజేయాలన్నారు. ఐటిడిఏ ద్వారా 3రోడ్లకు అనుమతులు పొందాలన్నారు. మత్స్యశాఖ ద్వారా చేపట్టనున్న పాండ్స్ నిర్మాణాలకు తీర్మానం పొందిన తర్వాతనే అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, ఆర్డీవో కొమురయ్య, ఇంజనీరింగ్ అధికారులు తానేశ్వర్, సురేష్, రామిరెడ్డి, గిరిజన సంక్షేమ అధికారులు నాగ సాగర్, ఎటిడబ్ల్యూఓ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## వైస్‌ఎంపిపి కుటుంబానికి పరామర్శ

కురవి, మే18, ప్రభాతవార్త

ఇటీవల కురవి వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య తల్లి దొంగలి కనకమ్మ మరణించగా గురువారం జర్నలిస్టులు ఆమె చిత్రపటానికి నివాలులు అర్పించారు. వైస్‌ఎంపిపి నర్సయ్యను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెనుగొండ నాగేందర్, శంకర్రావు, సత్యనారాయణ, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పరిహారం అందించాలని వినతి : మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్

మహబూబాబాద్ ప్రతినిధి, మే 18



ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు తోట వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ శశాంకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా వ్యా ప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. మిల్లర్లు వరిధాన్యం ఎంతమంచిగా ఉన్నా బి గ్రేడ్ ధాన్యంగా మాత్రమే తీసుకుం టున్నారని,దీనితో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. రైతుల దాన్యంలో మిల్లర్లు తరుగుపేరుతో దగా చేస్తున్నారని కలెక్టర్ స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. మహబాద్ మున్సిపాలిటిలో విలీన గ్రామాల్లో కూడుకున్న 36వ వార్డులో నీటి సమస్యను తీర్చాలని వినతిపత్రం ద్వార తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రియాజ్‌పాష, టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జీ అంబాల శివకుమార్, బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ సీతరాంరెడ్డి, టిపిసిసి ఎస్సెసెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్,అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

దంతాలపల్లి, మే 18, ప్రభాతవార్త



మండలకేంద్రంలో ప్రధాన రహదారిపై లారీకింద పడి తీవ్ర గాయాలపాలై వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. దంతాలపల్లి మండలకేంద్రానికి చెందిన తుర్పాటి శివరాం(51) టీ తాగడానికి సెంటర్‌కు వస్తుండగా సూర్యాపేట నుండి వరంగల్ వైపు వెళ్ళె ఎపి16టిడబ్ల్యూ4715 నెంబరు గల లారీ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టగా తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అతన్ని వరంగల్ ఎంజిఎంకు చిక్సిత నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతుడి బార్య తూర్పాటి జ్యోతి ఇచ్చిన పిర్యాదు మేరకు అసిఫాబాద్‌కు చెందిన లారీడ్రైవర్ ప్రకాష్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

## బహుజనులు ఏకమైతే సహించలేకపోతున్నారు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో బహజనులు ఏమైతే కాంగ్రెస్ నాయకులు సహించలేకపోతున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కేవలం ఒకే వ్యక్తి విగ్రహాలను ఏర్పాటుచేసిన విషయం నిజం కాదా అన్నారు. ప్రస్తుతం తమ నాయకుడు పుట్ట మదు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ వారి గురించి ప్రజలకు వివరిస్తున్నాడని అయన అన్నారు. నియోజక వర్గంలో10వేల ఇండ్లు కట్టించామని చెపుతున్న కాంగ్రెస్ నాయకులు అవి ఎక్కడ కట్టారో చూపించాలన్నారు. బిపి మండల బహిరంగ సభకు అధిక సంఖ్యలో బహుజనులు తరలిరావటాన్ని కాంగ్రెస్ నాయకులు సహించలేకపోతున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాయంలో ప్రతిపక్షనాయుల ఇండ్లపైన దాడులు చేసిన సంఘటనలు మర్చిపోలేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఅప్షన్ సభ్యుడు ఎస్‌కె యాకూబ్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు బాబా, ఎండి ఫయాజ్, ఆసిఫ్, ఇర్ఫాన్, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్, మే18, ప్రభాతవార్త



ఐకెపి వివోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వివోఏల సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక, జిల్లా నాయకులు చిల్ల నిరంజన్, సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు ఇస్సంపెల్లి సైదులు, జమ్ముల శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డివో కార్యాలయం వరకు వివోఏల ఆధ్వర్యంలో ర్యాలీగా వెల్లి ఆర్డివోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐకెపి వివోఏలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 32రోజులుగా మండుటెండల్లో సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. వివోఏల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య దోరణిని వీడి చర్చలకు పిలిపించి సమ్మె విరమింపచేయాలని లేనిపక్షంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన ఆర్డివో సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, హన్మంతు, రాధిక, రమ, మంజుల, రమేష్, రాము, కవిత, విజయలక్ష్మి, సోమశేఖర్, వెంకన్న, రజిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో ఆగస్టు 2023-24వ విద్యా సంవత్సరంలో ప్రవేశా లకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎ.నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి జూన్ 10 వరకు వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, జులై ఆగస్టు 01 నాటికి 14 సంవత్సరాలు వయస్సు పూర్తయిన వారు అర్హులని, అభ్యర్థులు తమ సొంత సెల్‌పోన్ నెంబర్లు ఉపయోగించాలని, రిజిస్ట్రేషన్ చేసిన ప్రతీ అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐటిఐలలో ఆప్షన్లు ఎంచుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఈ నెల 21న సిరిసిల్లలో మ్యూజికల్ కాన్సెప్ట్

సిరిసిల్ల టౌన్, మే 18, ప్రభాతవార్త :

ఈ నెల సిరిసిల్ల మినీ స్టేడియంలో బిఫోర్ మ్యూజికల్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖ గాయని, గాయకులు హజరై అలరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి, యువకులతో పాటు కుటుంబ సబ్యులు వచ్చేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొనేవారు బుక్ మై షో ద్వారా టికెట్‌లను పొందాలని, ఇందులో వివిఐపి, ప్యామిలీలకు విడివిడిగా కేటాయించినట్లు తెలిపారు. అలాగే టికెట్లు కావాల్సిన వారు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్టాల్ ఏర్పాటు చేశామని, గోపాల్‌నగర్ చౌరస్తా వద్ద రాజు పాన్‌షాపు దగ్గర టికెట్లు లబిస్తాయని తెలిపారు.

# తొర్రూరు వార్త

## 15న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నెల్లికుదురు, మే 18, ప్రభాతవార్త



ఈ నెల 15న కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధిహామీ సమస్యలపై నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని నెల్లికుదురుతోపాటు పలు మండలాల సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ ఇరుగు అనీల్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని శ్రీరామగిరి, బంజర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులవద్దకు వెళ్ళి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉపాధిహామీ కూలీలకు రోజుకొక్కంటికి రూ.6వందలు చెల్లించాలని, పని ప్రదేశంలో వసతులు కల్పించాలని, 2వందల రోజుల పనిధినాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాకలక్ష్మి, మంగమ్మ, వెంకన్న, వీరయ్య, కిషన్,బద్రు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


## వస్త్రాల బహుకరణ అభినందనీయం

తొర్రూరు రూరల్, మే18, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేయడం అభినందనీయం అని వృత్తిసంఘాల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, షాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో రజకసంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య మేనత్త దశదిన కర్మ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్గ శ్రీను, గణపురం లక్ష్మణ్, గట్టు నవీన్‌కుమార్, కృష్ణమూర్తి, సురేష్, సారయ్య కుటుంబ సభ్యులు, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున పెద్ద కాల్వ కల్వర్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త :



నిజాం కాలంనాడు నిర్మించిన మానేరు పెద్దకాల్వ కల్వర్టు ప్రమాద స్థితికి చేరుకుంది. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టునుండి పెద్ద కాల్వ ద్వారా పేనమడుగు రిజర్వాయరు నుండి సింగ సముద్రంలోకి వెళ్ళే ప్రధానమైన పెద్ద కాల్వ ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద కాల్వ ఇరువైపుల పంట పొలాలు ఉండడంతో పాటు ఇటు వైపునే ఉన్న తాళ్ళ ఎల్లమ్మ ఆలయం ఉన్నందున, నిత్యం ఎంతో రైతులతో పాటు ప్రజలు వెళుతుంటారు. ఇదే దారి వెంట కాలి నడకతో పాటు వహానాలు సైతం నిత్యం తిరుగుతుంటాయి. మల్లారెడ్డిపేట, గంభీరావుపేట ప్రజలకు రహదారి అయిన ఈ రోడ్డుపై మార్గం ప్రమాదపు అంచులకు చేరుకుంది. కాగా ఇదే దారిలో నిర్మిస్తున్న మల్లారెడ్డిపేట బ్రిడ్జి నిర్మానం పనులు జరుగుతున్నందున అక్కడక భారి వహనాలు వస్తున్నాయి. ఈ దారివెంట వచ్చే వాహన చోదకులు కాల్వ ఎప్పుడు కూలుతుందోనని భయబ్రాంతులకు గురువుతున్నారు. కల్వర్టు అడుగు భాగాన ఇరువైపులా కట్టడాలు తొలిగిపోవండంతో ఎప్పుడు ఈ బ్రిడ్జి కుంగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరుగకముందే క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి పున: నిర్మాణ పనులు చేపట్టలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అన్ని పార్టీలు మెనిఫెస్టోల్లో చేర్చాలి



గూడూరు, మే 18, ప్రభాతవార్త

చాకలి కులస్తులను ఎస్సీ జాబితాల్లో చేర్చే అంశాన్ని వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ మెనిఫెస్టోల్లో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎదునూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. గూడూరులో గురువారం నిర్వహించిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న హైదరాబాద్ సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వ హించనున్న ఎస్సీ సాధన సమితి 6వ వార్షికోత్సవ మహాసభలో చాకలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈమేరకు వార్షికోత్సవ సభ వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆయన స్థానిక సంఘ నాయకులతో కలిసి ఆవిష్క రించారు. చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని, వాషర్‌మెన్ ఫెడరేషన్‌ను పునరుద్ధరణ చేసి పాలకవర్గాన్ని నియమించాలని, వృత్తిదారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే దేశంలోని 18 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చారని, తెలంగాణా లో కూడా చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, రాసమల్ల వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి కృష్ణ, నల్లతీగల యాకయ్య, మడిపెద్ది భాస్కర్, బుచ్చిరాములు, కందికొండ

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే సీతక్క



కేసముద్రం, మే 18, ప్రభాతవార్త

మండలంలోని గాంధీపురం శివారు వెంకట్రాంతండాలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన ములుగు ఎమ్మెల్యే సీతక్క, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నియో జకవర్గ నాయకుడు మురళీ నాయక్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట కలవల సర్పంచ్ గంట సంజీవరెడ్డి, దస్రూ నాయక్, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఎదల్ల యాదవరెడ్డి, ఎంపిటిసి అశోక్‌రెడ్డి, స్థానిక పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి సీతక్కను నాయకులు ఘనంగా సన్మా నించారు.

## మార్కెట్‌ను సందర్శించిన ట్రెయినీ ఐఎఎస్

కేసముద్రం, మే 18, ప్రభాతవార్త

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను మహబూబాబాద్ జిల్లాకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ అధికారి ఫర్మర్ పింకేష్‌కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో రైతులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను, మంచినీరు, చద్దిమూట కార్యక్రమాలను పరిశీలించారు. మార్కెట్ సిబ్బంది పనితీరును కూడా పరిశీలించారు. మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్‌తో మాట్లాడి మార్కెట్ నిర్వహణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

మృతుడి కుటుంబానికి రూ.4 వేలు అందజేత



ములుగు, మే 18, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలో ఇటీవల మృతి చెందిన తలగంపల నర్సయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్‌లు గురువారం దశదిన కర్మకు హాజరై 25 కిలోల బియ్యం, రూ. 4 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, ములుగు నియోజకవర్గ యూత్ ఇంచార్జీ కోగిల మహేశ్, ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్న విజయ్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు రాజా హుస్సేన్, సీనియర్ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, గజ్జి నగేష్, కనకం లింగమూర్తి, ఎంపెల్లి దిలీప్, ట్రస్టు సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, మునిగాల మహేశ్, చౌలం వేణు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఏటూర్‌నాగారం, మే 18, ప్రభాతవార్త:

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. స్థానిక ఎంపిడీఓ కార్యాలయంలో తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములగు ఎమ్మెల్యే సీతక్క హాజరై కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు 46, మందికి, షాదీ ముబారక్ లబ్దిదారులకు 6 గురికి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమావగా వ్యవహరిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటున్నారు. సీఎం కేసీఆర్‌కు మొట్టమొదటిగా ములుగు జిల్లాలో జరిగిన సంఘటన ఆడపిల్ల పెళ్లికై దాచుకున్న డబ్బులు కాలిపోవడంతో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉండగా, స్వయంగా చూసిన ముఖ్యమంత్రి చెలించిపోయ వెంటనే ఆయన పేదింటి ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిడిఓ కుమార్, ఎంపిపీ అంతటి విజయ నాగరాజు, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపిటిసి కుమ్మరి స్వప్న చంద్రబాబు, ఆర్ఐ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ఎండి ఖాజా పాషా,రాంనర్సయ్య,బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు, ఎస్ఐ 2 పోరిక లాల్, పోలీస్ సిబ్బంది వెంకన్న, రమేష్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పత్తి విత్తనాల ధరలు తగ్గించాలి

గూడూరు, మే 18, ప్రభాతవార్త



వర్షాకాల సాగు కొరకు పత్తి విత్తనాల ధరలను తగ్గించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా కేసముద్రం, గూడూరు సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య కోరారు. ఈమేరకు జిల్లా కమిటి పిలుపులో భాగంగా స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు గురువారం వినతిపత్రం అందజేసారు. పత్తి విత్తనాల ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం సరైంది కాదన్నారు. విత్తనాల కంపెనీల లాభాల కొరకు ధరలు విపరీతంగా పెంచి రైతులపై భారం మోపడం విచారకరమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని, ఒక విత్తన ప్యాకెట్‌పై రూ.43 పెంచడం వల్ల రూ.10కోట్ల భారం రైతులపై పడుతున్నదన్నారు. పత్తి విత్తనాల డిమాండ్‌ను బట్టి కొంతమంది వ్యాపారులు వాటిని బ్లాక్ చేసే పరిస్థితులు కూడా ఉంటాయని, ఇదే అదనుగా నకిలీ విత్తనాలు రాజ్యమేలే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసారు. విత్తనాల కల్తీని అరికట్టేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అడ్డూరి బ్రహ్మాచారి ఉన్నారు.

## పార్టీ బీమా చెక్కు అందజేత



గూడూరు, మే 18, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన చొప్పదండి సాంబయ్య ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందగా రాజీవ్ గాంధీ ప్రమాదబీమా కింద రూ.2 లక్షలు మంజూరైంది. ఈమేరకు సదరు బీమా చెక్కును మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేసారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలో లేకపోయినా కార యకర్తల క్షేమం కోసం రూ.2లక్షల ప్రమాదబీమా ఇస్తున్న ఏకైక పార్టీ తెలంగాణా కాం గ్రెస్‌పార్టీ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 42971 మంది కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ బీమా చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు రాధ, మేకల వీరన్న, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు

గూడూరు, మే 18, ప్రభాతవార్త

వర్షాకాలం సాగుకు రైతులు తమ పంట పొలాల్లో భూసారం కొరకు ఉపయోగపడే పచ్చి రొట్ట ఎరువుకు సంబంధించి జీలుగ విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఆల్ల రాకేష్ తెలిపారు. గూడూరు, గాజులగట్టు ఆగ్రోస్ సెంటర్లలో ఈ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తాకు రూ.842.70లు మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మిరప, వరి పండించే రైతులు తప్పనిసరిగా జీలుగ పంటను పండిస్తే భూసారం పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. అదే విధంగా ఈ ఆగ్రోస్ కేంద్రాల్లో పెసరి విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని, వీటికి మాత్రం సబ్సిడీ లేదని ఎఓ తెలిపారు.

# స్టేషన్‌ఘన్‌పూర్ అడ్డా నాదే..!

## ఇక్కడే పుట్టినా ఇక్కడే చస్తా..!!

## ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య



**రఘునాథపల్లి, మే18 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ అడ్డా నాదేనని, ఇక్కడే పుట్టినా.. ఇక్కడే చస్తా.. పార్టీకోసం నిరంతరం పనిచేసే పార్టీ కార్యకర్తలే పార్టీకి పునాదులు అని, పార్టీ కార్యకర్తలే నా బలం నా బలగం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని నిడిగొండ వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన ఖిలాషాపురం క్లస్టర్ 2 ఆత్మీయ సమావేశం నిర్వహించగా సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందుగా కళాకారులతో పెద్దఎత్తున ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే రాజయ్య సీఎం కేసీఆర్ సందేశానికి సభలో వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పార్టీ కుటుంబ సభునయలతో మమేకమయేనయందుకు పార్టీశ్రేణులు కలుసుకోవడానికి ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తు తెలంగాణలోని పథకాలను గడపగడపకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్‌గౌడ్, నూనెముంతల యాకస్వామి, శివరాత్రి రాజు, నియోజకవర్గ నాయకులు నామాల బుచ్చయ్య, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మహిళ నాయకురాలు మడ్లపల్లి సునీత, తిప్పారపు రమ్య, బాబురావు, మమత, కేమిడి రమ్య, రాజు, ఎడ్ల బాలరాజు, సృజన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రదత అందరి బాధ్యత

**పాలకుర్తి, మే18 ప్రభాతవార్త :** గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత అని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం మండలంలోని విస్నూర్, ఎల్లరాయిని తొర్రూరు గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పరిశుభ్రత కార్యక్రమాలను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ సైడ్‌డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఇంటింటికి జరుగుతున్న సెగ్రిగేషన్, నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతీ గ్రామం, వార్డు పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలని, లక్ష్యంతో సిబ్బంది పనిచేయాలని అన్నారు. గ్రామ కార్యదర్శులు వారికి కేటాయించిన లక్ష్యాలను సమయానకూలంగా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై రైతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌ఫామ్ పంట సాగు లాభదాయకమని అన్నారు. అధిక దిగుబడి కలిగిన ఈ పంటలను అందరూ ఎంచుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, ఉద్యానవనశాఖ అధికారి లత, గ్రామాల సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, ఎంపీడీవో అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ధాన్యం కొనుగోలు లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయుటకు సంబంధించి ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ఈనెలాఖరులోగా పూర్తిచేయాలని వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలు ఎకునకవగా సిద్దం చేసుకుని తరలించాలని సూచించారు. ఇప్పటికే మండలాల వారిగా ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారులను నియమించి సజావుగా కొనుగోలును జరపడం జరుగుతుందని, మిగిలిన లక్ష్యాలను ఈ మాసం చివరి వారం వరకు పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశం టెలికాన్ఫరెన్స్‌లు, వీడియోకాన్ఫరెన్స్‌లు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీసీఎస్ఓ రోజారాణి, డీసీవో కిరణ్‌కుమార్, డీఎం సంధ్యారాణి, డీపీఎంలు అసిస్టెంట్ రిజిస్టర్స్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గిరి గూడేలలో ఇంటింటికీ భగీరథ నీళ్లు : పీఓ అంకిత్



**ఏటూర్‌నాగారం, మే 18, ప్రభాతవార్త:** ఐటిడిఏ పరిధిలోని గిరిజన గూడేలలో మరియు తండాలలో ప్రతి ఇంటికి మిషన్ భగరీథ నీళ్ల అందించాలని పీవో అంకిత్ అన్నారు. స్థానిక ఐటిడీఏ కొమరం భీం సమావేశ మందరింలో పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై పీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగరీథ కార్యక్రమం ద్వారా గిరిజనులకు మంచినీళ్లు అందించాలని అన్నారు. గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టియాన గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో 9 మండలాల్లోని 351 గిరిజన ఆవాస ప్రాంతాలలో 142 మందిని భగీరథ వాటర్ మెన్‌లుగా ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. వేసవిలో గిరిజన ప్రజల దాహార్తిని తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమశాఖ కృషి చేస్తుందన్నారు. వాటర్ మెన్‌లు ఉదయం, సాయంత్రం సమయ పాలన పాటిస్తూ, ప్రతి గ్రామానికి మంచినీరు అందించాలని పీఓ సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇఇ సుభాష్, డిఇ రవీంధర్, ఏటూర్‌నాగారం డిఈ సతీష్, జిల్లాలోని 9 మండలాల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.













